TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

manchithanamjournalist.online

గురువారం, ఆగస్టు 13 2026, సంపుటి : 03 సంచిక : 26 - పేజీలు - 8 వెల : 5 రూ/..






## మాజీరాష్ట్రపతి కోవింద్

# బయోగ్రఫీ

**- ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ**

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయం ఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గద ర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని మిగతా2లో...

## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి

# బకాయిల వసూళ్లు

**మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం**

**డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి**

**పౌరసరఫరాల శాఖ సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్టు 12 :** సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు.

మిగతా2లో...



## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

**వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం**

**అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్**

**మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఆగస్టు 12 :** తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో

మిగతా2లో...

## తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

**- ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి**

**- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి**





## చర్చకు నేను సిద్ధం.. అన్ని ప్రశ్నలకూ

# సమాధానమిస్తా: అమిత్‌షా



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే.. చర్చ జరపడానికి ప్రభుత్వం

మిగతా2లో...




## ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మేడిగడ్డ పునరుద్ధరణ

**- గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుపై కన్సల్టెన్సీ నియామకం**

**- ప్రాజెక్టుల పరిహారం.. పునరావాసం వేగవంతం**

**- గరిష్ట స్థాయిలో గోదావరి జలాల వినియోగం..నీటి పారుదల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

**మేం టి హబ్‌ను తెస్తే..**

**వారు అనుముల హబ్స్‌తో దోపిడీ**


**మరోమారు ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్టు 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతు న్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌ను 'ను నిర్మిస్తే... మిగతా2లో...

## టాటా సన్స్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

**- ఆరు నెలల ముందే తప్పకున్న చంద్రశేఖరన్**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ చైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్

మిగతా2లో...

## జింబాబ్వేలో ఘోర ప్రమాదం..

**- పడవ బోల్తాపడి 44 మంది దుర్మరణం**



**హరారే:ఆగస్టు 12 :** జింబాబ్వేలోని కరీబా సరస్సులో ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న పడవ ఒక్కసారిగా బోల్తా పడటంతో సుమారు 44 మంది మృతి చెందారు. పలువురి జాడ గల్లంతైంది. 67 మందిని సహాయక సిబ్బంది కాపాడింది.

మిగతా2లో...

# శ్రీ వారాహి సహిత ఉన్మత్త భైరవ దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

- ఆషాఢ మాస ముగింపు అమావాస్య వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం
- భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న భక్తులు



**వరంగల్,** ఆషాఢ మాస ముగింపు అమావాస్యను పురస్కరించుకుని మారుతీ హిల్స్ కాలనీ, న్యూ శాయం పేట సర్కిల్, క్యారియర్ పాయింట్ కాలేజ్ వెనుక వైపు చాకిరేవు గుట్ట లోని శ్రీ వారాహి సహిత ఉన్మత్త భైరవ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమావాస్య సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలిరావడంతో దేవాలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా శ్రీ వారాహి అమ్మవారికి, ఉన్మత్త భైరవ స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని, స్వామివారిని వివిధ రకాల పుష్పాలు, పూల మాలలు, పండ్లు, ప్రత్యేక అలంకరణలతో సుందరంగా అలంకరించారు. రంగురంగుల పుష్పాలతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమావాస్య రోజున శ్రీ వారాహి అమ్మవారిని, ఉన్మత్త భైరవ స్వామివారిని దర్శించుకుంటే దైవానుగ్రహం లభిస్తుందని విశ్వసించే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల సందర్భంగా మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు**

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరభద్రనాథ్ మాట్లాడుతూ ఆషాఢ మాస ముగింపు అమావాస్యను అత్యంత విశిష్టమైన రోజుగా భావిస్తారని తెలిపారు. ఈ పవిత్రమైన రోజున శ్రీ వారాహి అమ్మవారికి, ఉన్మత్త భైరవ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, సంతోషం నెలకొనాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.

**ఘనంగా అన్నదాన కార్యక్రమం**

ప్రత్యేక పూజల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమావాస్య సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రాక కొనసాగడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు క్రమశిక్షణతో స్వామివారి, అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరి ంచారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలను విజయవంతం చేశారు.

# వరంగల్‌లో డిజిటల్ కనెక్టివిటీపై పార్లమెంట్‌లో ఎంపీ కడియం కావ్య



**వరంగల్, ఆగస్టు 12**

వరంగల్ జిల్లాలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో 4జీ, 5జీ మొబైల్ సేవల విస్తరణ, నెట్‌వర్క్ సమస్యల పరిష్కారం, కొత్త మొబైల్ టవర్ల ఏర్పాటుపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానమిస్తూ.. జూన్ 2026 నాటికి వరంగల్ జిల్లాలో 218 గ్రామాలు ఉండగా, 217 గ్రామాలకు మొబైల్ కనెక్టివిటీ, 216 గ్రామాలకు 4జీ సేవలు, 47 గ్రామాలకు 5జీ సేవలు అందుతున్నాయని తెలిపారు. వరంగల్ జిల్లాలో మిగిలిన ప్రాంతాలకు కూ డా మెరు గైన 4జీ, 5జీ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ కడియం కావ్య కోరారు. ఉపాధి, ప్రభుత్వ సేవలకు నాణ్యమైన డిజిట ల్ కనెక్టివిటీ ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.

# రబ్బానిపాషా కుటుంబానికి రూ.10.57 లక్షల బీమా చెక్కు అందజేత





**హనుమకొండ,ఆగస్టు 12**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రతి సభ్యుడి సంక్షేమమే తమ కమిటీ ధ్యేయమని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన క్లబ్ సభ్యుడు, దివంగత డెస్క్ జర్నలిస్ట్ రబ్బానిపాషా కుటుంబానికి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రూ.10.57 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించిన ఘనత గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే-ఐజేయూ యూనియన్‌కు దక్కుతుందని అన్నారు. సభ్యులు, వారి కుటుంబాలకు అండగా నిలిచేలా గత ఏడాది తీసుకున్న బీమా పాలసీని ఈ ఏడాది కూడా రెన్యూవల్ చేయాలని కమిటీ నిర్ణయించిందని తెలిపారు. రబ్బానిపాషా కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ కమిటీ, యూనియన్ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు కలిసి రబ్బానిపాషా కుటుంబ సభ్యులకు బీమా చెక్కును అందజేశారు. ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాలసీ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రెటరీలు, ఈసీ సభ్యులు, టీయూడబ్ల్యూజే-ఐజేయూ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, ఉర్దూ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఫోటో కాంపిటీషన్ కార్యక్రమంలో అవార్డు గ్రహీత ఆంధ్రజ్యోతి దినపత్రిక డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్ హరీష్ గౌడ్ ను సత్కరించారు

# దేవరయంజాల్లోని కోల్డ్ స్టోరేజ్ లో భారీ అగ్ని ప్రమాదం

- మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్న ఫైర్ సిబ్బంది



**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట :**

శామీర్ పేట్ డివిజన్ పరిధిలోని దేవరయంజాల్ లో గల కోల్డ్ స్టోరేజ్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దేవరాయంజాల్ పీసరి వేణుగోపాల్ రెడ్డికి చెందిన కోల్డ్ రష్ లాజిస్టిక్స్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు సమాచారం. గోదాం నుంచి దట్టమైన పొగ, మంటలు భారీగా ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు


**నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన డీసీపీ**



**మంచితనం జర్నలిస్ట్ కూకట్‌పల్లి, ఆగస్టు 12:**

కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రితిరాజ్‌ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, కూకట్‌పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిడబ్ల్యుజెఎఫ్ కూకట్‌పల్లి కార్యవర్గ సభ్యులను డీసీపీ అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ కూకట్‌పల్లి జోన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తామని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారితో పాటు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. టిడబ్ల్యుజెఎఫ్ కూకట్‌పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ డీసీపీ రితిరాజ్ తెలంగాణ పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న అధికారిణిగా గుర్తింపు పొందారని తెలిపారు. బీహార్‌లోని పాట్నాకు చెందిన రితిరాజ్ ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొందారని, 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణిగా తెలంగాణ కేడర్‌కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ అనంతరం పలు కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీగా పనిచేసిన సమయంలో ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో ఆమె కీలకంగా వ్యవహరించారని, పోలీసు సంక్షేమ కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర పోషించారని ఎర్ర యాకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ కూకట్‌పల్లి ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు, ఉపాధ్యక్షులు బొమ్మ గోపి, కోశాధికారి మహమ్మద్ షబ్బీర్, కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్, నవీన్ కుమార్, సైదులు, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే




**హైదరాబాద్:** తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చెక్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యాజ్యంపై గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అయితే 4 వారాలైనా కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్? గోపాల్? హైకోర్టుకు తెలిపారు. దీంతో ఈ పిటిషన్?పై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ, విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాలి : కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టు న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు ఈ పథకం కింద దాదాపు రూ.16 వేల కోట్లు పంపిణీ చేశారని, కానీ ఈ పథకాన్ని చట్టసభల్లో ఆమోదింపచేయలేదని తెలిపారు. కేవలం జీవో ద్వారానే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏదైనా పథకం కొనసాగించాలంటే చట్టసభల్లో తీర్మానం చేసిన తర్వాత అమలు చేయాల్సి ఉంటుందని విజయ గోపాల్ వాదించారు. ఈ పిటిషన్?పై గత నెల 9న విచారణ జరిగిన సందర్భంగా కౌంటర్ దాకలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ : ఈరోజు జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సంక్షేమ కార్యక్రమమని, దీని కింద నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతులు లబ్ధి పొందుతున్నారని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు తెలిపారు. వివిధ శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉన్నందున కౌంటర్ దాఖలు చేయడంలో ఆలస్యమైందని కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ 4 వారాల గడువు కోరారు. నాలుగు వారాల గడువు ఇచ్చిన హైకోర్టు అప్పటివరకు కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు ఈ పథకం కింద ఎలాంటి చెక్కులు మంజూరు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# కడ్తాల్ ప్రగతి ఉన్నత పాఠశాలలో హిందూ వ్యతిరేక బోధనలు చేస్తున్నారంటూ ఏబీవీపీ ఆందోళన

**మంచితనం జర్నలిస్ట్ కడ్తాల్, ఆగస్టు 12**




: కడ్తాల్ ప్రగతి ఉన్నత పాఠశాలలో హిందూ వ్యతిరేక బోధనలు చేస్తున్నారంటూ విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావడంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కడ్తాల్ శాఖ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు చేరుకున్నారు.

తరగతి గదిలో హిందూ మతం, హిందూ దేవతలపై అభ్యంతరకరంగా బోధనలు చేస్తున్నారని ఆరోపిస్తూ సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు పాఠశాల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో యాజమాన్యం సదరు ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించినట్లు ఏబీవీపీ నాయకులు తెలిపారు. ఇకపై పాఠశాలలో ఎలాంటి మతవ్యతిరేక లేదా విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే బోధనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పాఠశాల యాజమాన్యం హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ, అభం శుభం తెలియని విద్యార్థులకు మతపరమైన విద్వేషాలను ప్రేరేపించే విధంగా బోధనలు చేయడం సరికాదన్నారు. విద్యార్థుల్లో మత సామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే విధంగా విద్యాబోధన ఉండాలని సూచించారు. ఇలాంటి వివాదాలకు తావు లేకుండా పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయుల బోధనా తీరుపై తగిన పర్యవేక్షణ చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దోనాదుల మహేష్, రవీందర్ రెడ్డి, సిద్ధిగారి కుమార్, తుప్పరి శ్రీను, మునేష్, శ్రీకాంత్, పవన్, సందీప్, శ్రీను, పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లోకి
# నిరుద్యోగులకు నో ఎంట్రీ



**హైదరాబాద్ :** గాంధీ భవన్‌లో నిరుద్యోగులకు చేదు అనుభవం ఎదురైంది. పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలని మంత్రి శ్రీధర్ బాబును కలిసి విజ్ఞప్తి చేసేందుకు గాంధీ భవన్‌కు వెళ్లిన నిరుద్యోగులను లోనికి రాకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. తమ సమస్యలు చెప్పుకునేందుకు వస్తే అడ్డుకోవడం నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిచికా జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు కనీసం కలిసేందకు కూడా సమమయం ఇవ్వండం లేదని మండిపడుతున్నారు.

## రాయదుర్గంలో భూదోపిడీని అడ్డుకుంటాం
# ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్




**రాయదుర్గం:** రాయదుర్గంలో జరుగుతున్న ఈ భూ దోపిడీని అడ్డుకుని తీరుతాము.. దీని మీద మేము గవర్నర్, సీఐడీ, సీబీఐ దగ్గరికి పోతామని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బుధవారం రాయదుర్గం మల్కం చెరువు ఎదురుగా నిర్మిస్తున్న పీఎం ఏక్తా యూనిటీ మాల్ నిర్మాణ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రాయదుర్గంలో రూ.1700 కోట్ల విలువైన 7 ఎకరాల భూమి ని రేవంత్ రెడ్డి పీఎం ఏక్తా మాల్ నిర్మాణం పేరుతో తన బినామీ సంస్థలకు ఎలాంటి టెండర్లు లేకుండా కట్టబెట్టారని విమర్శిం చారు.రేవంత్ రెడ్డి ఎంత పెద్ద నేరస్థుడో ఆయనకి కొమ్ము కాస్తున్న అధికారులు కూడా అంతే నేరస్థులు. ఈ ప్రాజెక్టు కోసం గవర్న మెంట్ రూ.200 కోట్లు లోన్ ఇచ్చింది. రేవం త్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ వాళ్లకు కళ్లే కనబడటం లేదా అని ప్రశ్నించారు. రేవం త్ రెడ్డి బినామీ కంపెనీని నడుపుతున్నది ఐఏ ఎస్ జయేష్ రంజన్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ విష్ణు వర్ధన్ రెడ్డి అని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు దొంగ అగ్రిమెంట్లు, టెండర్లు చేసి వేల కోట్ల రూపాయలు పందికొక్కుల లాగా దోచుకుని తింటాము అంటే కర్రు కాల్చి అధికారులకు కూడా వాతలు పెడతామన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ భుజానికి
# సర్జరీ విజయవంతం




**హైదరాబాద్:** ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ భుజానికి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో బుధవారం శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి అయిందని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. సర్జరీ అనంతరం ఎన్టీఆర్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించారు. భుజానికి సర్జరీ కారణంగా ఎన్టీఆర్ కొంత కాలం వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ఆరోగ్యం స్థిరంగా ఉందని ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## వికారాబాద్‌లో రూ 27 లక్షల
# విలువైన గంజాయి పట్టివేత



**వికారాబాద్:** తాండూరులో రైలులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 52.88 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.27 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

**పక్కా సమాచారంతో దాడులు**

ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు తాండూరులో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రైలులో గంజాయిని తీసుకొచ్చిన ముగ్గురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి తాండూరులో రైలు దిగి, అక్కడి నుంచి మహారాష్ట్రకు తరలించేందుకు ఎదురుచూస్తున్నట్లు అధికారులు తెలిపార

**ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఒప్పందం**

గంజాయిని తరలించేందుకు నిందితులు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

బ్రీఫ్‌కేసుల్లో గంజాయి ప్యాకెట్లను పెట్టుకుని తరలిస్తున్న సమయంలో అధికా రులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు.

ఈ కేసులో ఒడిశాకు చెందిన మధు ప్రధాన్ (34), సింబా సాహక్ (22), నీల్ మండల్ (22)లను అధికారులు అరెస్ట్ చేశారు. గంజాయి అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో ఎక్సైజ్ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

## రైతులకు నీళ్లు ఇవ్వకుండా వరుణ యాగాలు చేస్తా
# క్షుద్ర పూజలు చేస్తా అంటే ఎలా జగదీష్ రెడ్డి



**హైదరాబాద్ :** నీళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం, మోసం చేస్తుంది. రెండు నెలలుగా గోదావరి పై బిఆర్ఎస్ పోరాటం చేస్తుంటే ... రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జీ జగదీష్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుని పోతుంటే , రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటు న్నాడు. కేసీఆర్ హయాంలో ఆనాడు శ్రీశైలం ఎగువన 10 నుంచి 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాడు. ఈ ప్రభుత్వంలో ఒక్క ఎకరా కు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయి ందన్నారు.ఎగువ నుంచి కృష్ణాకు బ్రహ్మాండ ంగా నీళ్లు వస్తు ంటే, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటుంది. పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి కన్న తల్లికి ద్రోహం చేస్తున్నాడు. నాగార్జున సాగర్‌లో నీళ్లున్న రైతులకు నీళ్లు ఇవ్వమని జిల్లా మంత్రి మాట్లాడుతుండు..! ఇప్పటికే పాలమూరుకుమొదటి పంట పండిం చుకునే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వ దుర్మా ర్గానికి ఇంతవరకు ఒక్క ఎకరానికి నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.నాగార్జున సాగర్ కు చుక్క నీరు రాకుండా, పోతిరె డ్డిపాడుకు నీళ్లు తరలిస్తున్నారు.25 వేల క్యూసెక్కుల నీళ్లు పోతిరెడ్డిపాడు నుంచి తరలిస్తుంటే.. నాగార్జున సాగర్ చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు నీళ్లు ఇవ్వకుండా పెద్ద కుట్ర చేస్తుంది.రైతులు ఆరుతడి పంటలు వేసుకోండని అంటున్నారు...ఆరుతడి పంటలకైనా నీళ్లే కావాలి కదా..అన్నారు.

**చంద్రబాబుదగ్గరలొంగిపోయి కుక్కలా బ్రతుకుతున్న రేవంత్..**

పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఇవ్వొద్దని డిమాండ్ చేసే దమ్ముందా... అని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 7 ప్రాజెక్టులపై రివ్యూ చెయ్యాలని ఎజెండాలో పొందుపరిచారు. బీఆర్ఎస్ మాట్లాడిన తరువాత ఎజెండా అంశాలపై లేఖ రాశారు. సమావేశాన్ని బహిష్కరించాలి , లేదంటే బీఆర్ఎస్ సైనికులు నాగార్జున సాగర్ నిండేంత వరకు పోతిరెడ్డిపాడు నీళ్లు తీసుకొని పోవడానికి వీల్లేదు. ఎవరి ఆదేశాలతో పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తరలిస్తున్నారు. చంద్రబాబు నాయుడు కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెట్టాడు. చంద్ర బాబు నాయుడు దగ్గర రేవంత్ రెడ్డి లొంగిపోయి కుక్కలా బ్రతుకుతున్నాడని ఫైర్ అయ్యాడు. నాగార్జున సాగర్ దగ్గర వరుణ యాగం చెయ్యడం కాదు... దమ్ముంటే పోతిరెడ్డిపాడు గేట్లు బంద్ చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని జగదీష్ రెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ కు ఇంతవరకు ఒక్క చుక్క నీరు రాలేదు. ఎడమ కాలువ క్రింద రైతులు పరిస్థితి దారుణంగా ఉంది. కేసీఆర్ హయాంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద బ్రహ్మాండంగా రైతులకు నీళ్లు ఇచ్చాము. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల సోయి ఉంటే రెండు పంటలకు నీళ్లు ఇవ్వొచ్చు. మంత్రి శ్రీధర్ బాబుకు చీమ రక్తం ఉంటే సిగ్గు తప్పిన మాటలు మాట్లాడకూడదు. చంద్ర బాబు నాయుడు నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ ఎందుకు లాగులు తడుపుకుంటున్నారు. నా ముందు మాట్లాడే దైర్యం తెలంగాణ

**ప్రభుత్వానికి లేదనే ఎజెండా పొందుపరిచాడు.**

ఉత్తమ్ కుమార్ రెడ్డి బుర్ర మోకాళ్లో ఉంది.. తెలంగాణలో 7 ప్రాజెక్ట్ లకు గూజ అనుమతులు పొందినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియదా...అని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. ఆరుతడి పంటలకు అర్ధం తెలియని ఎదవలు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు..ఇది మన దురదృష్టం. అడ్డగోలుగా భూ దందాలతో ముఖ్యమంత్రి , మంత్రులు బిజీగా ఉంటే.... అధికారులు రైతులకు దగ్గరకు వెళ్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంటాం. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య ఉంటే.... పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఎలా పోతున్నాయని ప్రశ్నించారు రైతులకు నీళ్లు ఇవ్వకుండా వరుణ యాగాలు చేస్తా.. క్షుద్ర పూజలు చేస్తా అంటే ఎలా...! అన్నారు జగదీష్ రెడ్డి. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మె ల్యేలు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపా ల్ రెడ్డి, నోముల భగత్, నల్లమోతు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్, బిఆర్ఎస్ నేతలు వంటెద్దు నరసింహారెడ్డి, కడారి అంజయ్య పాల్గొన్నారు.

## నిరుద్యోగుల నంచి ఎమ్మెల్సీ ప్రొఫెసర్
# కోదండరాంకు నిరసన సెగ



**సోమాజిగూడ:** ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాంకు నిరసన సెగ తగిలింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంచే అంశంపై కోదండరాంను అడుకున్న నిరుద్యో గులు అడ్డుకున్నారు. మీరు చెప్తేనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశాము, ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదు అని నిలదీశారు. మీ మాట లు నమ్మి మేము కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాము. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని పట్టించుకోకపోతే ఎందుకు మౌనంగా ఉన్నా రు మీడియా కూడా మా సమస్యలను కవర్ చేయడం లేదన్నారు.

మీరు 60 ఏళ్లకు సుప్రీం కోర్టుకు వెళ్లి ఎమ్మెల్సీ కావొచ్చు కానీ, మేము 30 ఏళ్లకు ఉద్యోగం చేయడానికి పనికిరామా అని సూటిగా ప్రశ్నించారు.మా సమ స్యలను కవర్ చేయమని మీడియాకు చెప్పండి అంటూ కోదండరాంను నిలదీశారు. దీంతో నిరుద్యోగులకు సమా ధానం చెప్పలేక కోదం డరాం వెనుదిరిగారు.

## అమెరికాలో అగ్ని ప్రమాదం చికిత్స పొందుతూ
# హన్మకొండ జిల్లా విద్యార్థి మృతి



**హన్మకొండ జిల్లా** అమెరికాలో విషాదం నెలకొంది. 15 రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో 75 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరిన హన్మకొండ జిల్లా విద్యార్థి మృత్యువుతో పోరాడి కన్నుమూశాడు.వివరాల్లోకి వెళ్లే.. హసన్‌పర్తి మండలం గంటూర్ పల్లికి చెందిన భరత్ చందర్ ఉన్నత విద్య కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఫ్లోరిడా లోని టాంపాలో ఉంటున్నారు. చదువు పూరవ్వడంతో ఇండియాకు వచ్చి పెళ్లి చేసుకుందామని అనుకున్నాడు. కానీ ఇంతలోనే అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. గత నెల 25వ తేదీన జరిగిన ఫైర్ యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడ్డాడు. దాదాపు 75 శాతం శరీరం కాలడంతో అతన్ని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే 15 రోజులుగా మృత్యువుతో పోరాడుతున్న భరత్.. తుదిశ్వాస విడిచారు.భరత్ మృతితో అతని స్వగ్రామమైన గుంటూర్‌పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. చదువు పూర్తి చేసుకుని తిరిగొస్తే పెళ్లి చేద్దామని అనుకుంటే.. ఇంతలోనే ఇలాంటి విషాద వార్త వినాల్సి వచ్చిందని భరత్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తీసుకు రావాలని కోరుతున్నారు.

# గిరిజన యువత టిక్కీ సేవలను
## సద్వినియోగం చేసుకోవాలి హరీశ్ రావు

**సిద్దిపేట :** గిరిజన యువత వ్యాపార రంగంలో ఎదగడానికి ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ చాలా ముఖ్యం. కష్టపడితే ఎవరైనా విజయాలు సాధించవచ్చు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట చాప్టర్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా గవర్నమెంట్ స్కూల్ లో చదివిన రమేష్ నాయక్ అనే గిరిజన బిడ్డ లండన్ లో 16 హోటళ్లు స్థాపించి గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగాడు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీ ప్రైడ్ ద్వారా సహకారం అందుకున్న సురేష్ నాయక్ అనే మరో గిరిజన బిడ్డ హైదరాబాద్‌లో హార్లిక్స్ బర్త్ డే కేకులు తయారుచేస్తూ పెద్ద కంపెనీలతో పోటీపడుతున్నాడు. ఇలాంటి స్ఫూర్తిదాయక కథల నుంచి యువత నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు కేసీఆర్ నాయకత్వంలో గిరిజన అభివృద్ధి కోసం వందల కోట్ల సబ్సిడీలు ఇస్తూ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారి గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

**రిజర్వేషన్లను పెంచాం..**




తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు విద్యా, ఉద్యో గాల్లో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచాం. దీనివల్ల ఎంతో మంది గిరిజన బిడ్డలు నేడు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారు. రాష్ట్రంలోని 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజన బిడ్డలను సర్పంచులుగా చేసి వాళ్లకు రాజ్యాధికారాన్ని అందించాం. జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఆ సంవత్సరం ఖర్చు కాకపోతే, అవి ల్యాప్స్ కాకుండా మరుసటి ఏడాడికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెచ్చి పక్కాగా అమలు చేశామన్నారు.6 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను రైతులుగా మార్చాం. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర ద్రోహం చేస్తోంది. మేనిఫెస్టోలో ఎన్నో చెప్పారు. పదో తరగతి పాస్ అయితే రూ.10 వేలు, పీజీ చేస్తే రూ.2 లక్షలు అన్నారు.. కానీ ఏ ఒక్కటి అమలు కాలేదని మండిపడ్డారు. మొన్న అసెంబ్లీలో మేం ప్రశ్నిస్తే.. ఎస్టీ కార్పొరేషన్ కు రూ.2,730 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఖర్చు పెట్టింది కేవలం రూ.70 కోట్లు మాత్రమే. ఆ డబ్బులు కరెంట్ బిల్లులకు, ఫ్యాన్లకు, కార్లకు సరిపోయాయి. ఒక్క గిరిజన బిడ్డకు కూడా ఉపాధి కల్పించలేదన్నారు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

## కొందరు ఎమ్మెల్యేల దొంగ సంతకాల నివారణకే
# ఫొటో రికగ్నైజేషన్ అయ్యన్నపాత్రుడు

**అమరావతి :** కొందరు ఎమ్మెల్యేల దొంగ సంతకాల నివారణకే ఫొటో రికగ్నైజేషన్ పెట్టామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆరు నెలలుగా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం వివిధ స్థాయిలో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లామని.. తమకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో వేచి చూస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈరోజు అమరావతి వేదికగా మీడియాతో అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యాబలం ఉంటేనే దక్కుతుందని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాని సభ్యులకు కొత్త ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఫ్లాట్స్ కేటాయించాలా.అని ప్రశ్నించారు. ఈ విషయంపైనా ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.




**అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకు..**

ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపు జీఏడీపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వాంటర్స్‌లో ఒకే లిఫ్ట్ ఉన్నందున పెద్ద వయస్సు ఉన్న వారు కింది అంతస్తులు కోరుకునే వారని ప్రస్తావించారు. అమరావతిలో మాత్రం ఎక్కువ లిఫ్టులు అందుబాటులో ఉండటం, వెంటిలేషన్, కాలుష్యం తక్కువ తదితర కారణాలతో పెద్ద వయస్సు ఎమ్మెల్యేలు పై అంతస్తులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

**స్వాతంత్ర్య వేడుకల్లో ప్రజలను భాగ స్వామ్యం చేసేలా కార్యక్రమాలు..**

స్వాతంత్ర్య వేడుకల్లో ప్రజలను భాగస్వామ్యం చేసేలా కార్యక్రమాలు చేపట్టామని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆగస్టు 14, 15వ తేదీల్లో అసెంబ్లీలో చేసే అలంకరణను ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఎవరైనా వచ్చి అసెంబ్లీ ప్రాంగణాన్ని వీక్షించవచ్చని వివరించారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను.. ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ
## ఇళ్లపట్టాల పంపిణీ మంత్రి జనార్దన్ రెడ్డి

**నంద్యాల జిల్లా:** బనగానపల్లెలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సొంత ఇళ్ల పట్టాలు బనగానపల్లె ప్రజల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ కూటమి ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని.. గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని తెలిపారు. నంద్యాల జిల్లాలోని బనగానపల్లెలో మంత్రి జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.



**అర్జీలు తీసుకుని మోసం చేశారు..**

వైసీపీ హయాంలో మూడు వేల మందికి పైగా పట్టాలు ఇస్తామని అర్జీలు తీసుకుని మోసం చేశారని మంత్రి విమర్శించారు. సహజంగా ఇళ్ల పట్టాల పంపిణీలో స్థానికులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. జగన్ హయాంలో డబ్బులకు ఆశపడి స్థానికేతరులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. నాటి ఇళ్ల పట్టాల జాబితాపై విచారణ చేపట్టి అనర్హులను గుర్తించామని చెప్పుకొచ్చారు. దాదాపు 1800 మంది స్థానికేతరులు ఉన్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. కాబట్టి మళ్లీ నూతనంగా ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని పేర్కొన్నారు.

**ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలి..**

నేడు అర్హులైన ప్రతి ఒక్కరూ ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఆరు దశల వెరిఫికేషన్ పూర్తి చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు, ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని, ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలో డబ్బులు తీసుకుని పట్టాలిప్పిస్తామన్న సంఘటనలు ఉన్న క్రమంలో ప్రజలను అప్రమత్తం చేశామని అన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో ఎవరి పైరవీలు పని చేయవని స్పష్టం చేశారు. అర్హతను ప్రాతిపదిక తీసుకుని పట్టాల పంపిణీ ప్రక్రియ అమలు చేస్తామని తెలిపారు. వచ్చే రెండు నెలల్లో అంటే.. అక్టోబర్ 12వ తేదీ లోపు రిజిస్టర్ అయిన అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని మంత్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి
## రావాలి హోం మంత్రి అనిత

**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. రోడ్లపై తిరుగుతూ తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ కంటే పెద్ద వేదిక జగన్‌కు ఏదైనా ఉందా.అని ప్రశ్నించారు. జగన్ ఇప్పటికైనా రాజకీయాలు పక్కనపెట్టి అసెంబ్లీకి వచ్చి చర్చించాలని పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో హోం మంత్రి అనిత మాట్లాడారు. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కూడా జగన్ ఎందుకు ఇవ్వట్లేదని నిలదీశారు. ఎమ్మెల్యేల హక్కులను జగన్ కాలరాస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీలో అక్రమాలంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు.




**జగన్‌కు డీఎస్సీ అక్రమాల గురించి మాట్లాడే హక్కు లేదు..**

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేని జగన్‌కు.. డీఎస్సీ అక్రమాల గురించి మాట్లాడే హక్కు లేదని అనిత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే డీఎస్సీపై తొలి సంతకం చేసిందని తెలిపారు. సుమారు 16 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వ్యాఖ్యానించారు. డీఎస్సీ అభ్యర్థుల కష్టాన్ని అవమానించేలా వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీయొద్దని హితవు పలికారు. డీఎస్సీపై వచ్చిన ప్రతి ఆరోపణకు అధికారులు ఆధారాలతో సమాధానం ఇచ్చారని అన్నారు.

**వైసీపీ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారు..**

కోర్టుల్లోనూ వైసీపీ నేతల ఆరోపణలకు ఎదురుదెబ్బలు తగిలాయని అనిత ప్రస్తావించారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకే వైసీపీ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ రాజీనామా డిమాండ్ వెనుక వైసీపీ నేతల భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. లోకేశ్‌ను రాజకీయంగా బద్నాం చేయడమే జగన్ లక్ష్యమని విమర్శించారు. లోకేశ్ నాయకత్వంలో పారదర్శకంగా పాలన అందిస్తున్నామని వెల్లడించారు. 16 వేల మందికి నియామక పత్రాలు ఇచ్చి గౌరవంగా ఉద్యోగాల్లోకి పంపామని చెప్పుకొచ్చారు. డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించామని ప్రస్తావించారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో వైసీపీ నేతలు రాజకీయాలు చేయొద్దని అనిత హితవు పలికారు.

## కదిరిలో ఉద్రిక్తత రౌడీషీటర్ కుటుంబం
# ఆత్మహత్యాయత్నం



**శ్రీ సత్యసాయి జిల్లా, :** కదిరిలో శివ అనే రౌడీషీటర్ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. రౌడీషీటర్‌ను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులకు తీవ్ర నిరసన ఎదురైంది. శివపై అనంతపురం ఎస్సీ, ఎస్టీ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలోనే శివను అదుపులోకి తీసుకునేందుకు కదిరి పోలీసులు ఇంటికి చేరుకున్నారు. అయితే, పోలీసుల రాకను గమనించిన రౌడీ షీటర్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా వారిపై తిరగబడటంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు రెండు గంటల పాటు శివ ఇంటి వద్ద తీవ్ర హైడ్రామా నడిచింది. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు రౌడీషీటర్ శివతో పాటు అతని భార్య, తల్లి క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ముగ్గురినీ పోలీసులు వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించే నిమిత్తం అక్కడ నుంచి అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో రౌడీషీటర్ శివ తండ్రి చంద్రశేఖర్ పోలీసులను తీవ్ర పరుష పదజాలంతో దూషించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 'పోలీసుల విధులకు తీవ్ర ఆటంకం కలిగించడమే కాకుండా ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

## ఈసారి కూడా అసెంబ్లీకి
# వైసీపీ డుమ్మా




**అమరావతి:** అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా హాజరుకాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అయితే శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని నిర్ణయించింది. వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.అసెంబ్లీలో వైసీపీకి తగిన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై ఆ పార్టీ మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తుతం రెండు పక్షాలే ఉన్నాయని, మూడో పక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

## నటి కాదంబరీ జెత్వానీ కేసులో కీలక పరిణామం

**విజయవాడ:** ముంబై సినీ నటి కాదంబరీ జెత్వానీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కృష్ణ జిల్లా సీఐడీ కోర్టుకు కుక్కల విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ కేసులో జెత్వానీ సోదరుడు, తల్లిదండ్రులు పేర్లు తొలగించటంపై లిఖిత పూర్వకంగా తన అభ్యంతరాలను సీఐడీ కోర్టుకు విద్యాసాగర్ అందజేశారు. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి సీఐడీ కోర్టు వాయిదా వేసింది. తనను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూల్ చేయటంతో జెత్వానీ తల్లిదండ్రులు, తమ్ముడి పాత్ర ఉందని కుక్కల విద్యాసాగర్ వెల్లడించారు. కొంత డబ్బును జెత్వానీ తల్లి ఆశా జెత్వానీ అకౌంట్‌కు బదిలీ చేశానని తెలిపారు. కొన్నిసార్లు జెత్వానీ తల్లి ఫోన్ చేసి తన కుమార్తె చెప్పినట్లుగా చేయాలని లేకపోతే ఇబ్బంది పడతావని బెదిరించిందని అన్నారు. దుబాయ్‌లో ఉన్న జెత్వానీ సోదరుడు అంబరీశ్‌కు నేరగాళ్లతో సంబంధం ఉందని బెదిరించారని చెప్పుకొచ్చారు.

## అమరావతిలో సీడ్ యాక్సిస్ రోడ్డు స్టీల్
## బ్రిడ్జిల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

**అమరావతి :** అమరావతిలోని సీడ్ యాక్సిస్ రోడ్డు, రెండు స్టీల్ బ్రిడ్జిలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (గురువారం) ప్రారంభించనున్నారు. అమరావతిలో కీలకమైన 9 లేన్ల రహదారిగా సీడ్ యాక్సిస్ రోడ్డును ప్రభుత్వం నిర్మిస్తుంది. సీడ్ యాక్సిస్ రోడ్డుకు సెంట్రల్ దీ=ూతో పాటు ఇరువైపులా 11 మీటర్ల వెడల్పుతో సర్వీస్ రోడ్లు నిర్మించనుంది.అమరావతిలో ఉత్తరం నుంచి దక్షిణానికి వెళ్లే చీ1 నుంచి రోడ్లన్నీ సీడ్ యాక్సిస్ రోడ్డుకు అనుసంధానం చేయనుంది. దొండపాడు నుంచి తాడేపల్లి వరకు కు సీడ్ యాక్సిస్ రోడ్డు అనుసంధానం కానుంది. సీడ్ యాక్సిస్ రోడ్డు 21.77 కిలో మీటర్ల మొత్తం పొడవు ఉంది. మూడు దశల్లో సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మిస్తుంది. ఫేజ్-1లో దొండపాడు నుంచి వెంకటపాలెం మంతెన ఆశ్రమం వరకు 14.35 కిలోమీటర్ల వరకు ఈ రోడ్డును నిర్మించనుంది. ఫేజ్-2లో వెంకటపాలెం నుంచి ఉండవల్లి పాత జాతీయ రహదారి వరకు 3.92 కిలోమీటర్ల ఈ రోడ్డు విస్తరించింది.రెండు స్టీల్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేయనుంది. ఫేజ్-3లో 3.50 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనుంది. ఉండవల్లిలో బకింగ్‌హామ్ కెనాల్‌పై 110 మీటర్ల స్టీల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయనుంది. కొండవీటి వాగు, గుంటూరు ఛానల్‌పై 280 మీటర్ల స్టీల్ బ్రిడ్జిని ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంది. అమరావతి రహదారి అనుసంధానంలో సీడ్ యాక్సిస్ రోడ్డు కీలకంగా మారనుంది.




## ఏపీ సీఎం సెక్యూరిటీ చీఫ్ ఎస్పీ భద్రయ్యకు ప్రెసిడెంట్ పోలీసు మెడల్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ చీఫ్, ఎస్పీ సీహెచ్.భద్రయ్య ) ప్రెసిడెంట్ పోలీసు మెడల్ సాధించారు. స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీసు మెడల్‌ను భద్రయ్యకు ప్రదానం చేయనున్నారు. 35 ఏళ్లకు పైగా పోలీసు సేవలో వివిధ హోదాల్లో పనిచేస్తూ.. ప్రస్తుతం ఏపీ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ఎస్పీ/కమాండెంట్‌గా భద్రయ్య కొనసాగుతున్నారు. వీవీఐపీల భద్రతా విభాగంలో ఆయన పని చేస్తున్నారు. గతంలో ఇండియన్ పోలీసు మెడల్‌ను భద్రయ్య సాధించిన విషయం తెలిసిందే. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే ప్రెసిడెంట్ పోలీసు మెడల్ రావడంపై భద్రయ్యకు పలు వురు అధికారులు అభినందనలు తెలిపారు.




### రక్షిత అడవులు ఏనుగులకు సురక్షిత
### ఆవాసాలే లక్ష్యం డిప్యూటీ సీఎం పవన్




**అమరావతి:** ఏనుగుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. ఏనుగుల ఆవాసాలు, కారిడార్ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఏనుగు కేవలం అడవిలో జీవి మాత్రమే కాదని, పర్యావరణ సమతులత్యకు ప్రతీక అన్నారు. భారతదేశ వారసత్వంలో ఏనుగులు అంతర్భాగమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగులు, చొరవతో వన్యప్రాణుల రక్షణను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పవన్ వెల్లడించారు. శిక్షణ పొందిన సిబ్బంది, రెస్క్యూ మౌలిక వసతులు, సాంకేతికతతో వేగవంతంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సురక్షిత సమాజాలు, రక్షిత అడవులు, ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యమని స్పష్టం చేశారు. 'ఏనుగులను కాపాడాలి.. అడవులను రక్షించాలి.. భవిష్యత్తును భద్రపరచాలి' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

TGTEL/25/A4111
మంచితనం దినపత్రిక
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY
గురువారం, ఆగస్టు 13 2026



# జేపీసీకి ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు
## లోక్‌సభలో తీర్మానం పాస్



**న్యూఢిల్లీ:** వివాదాస్పద ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ అమెన్డ్‌మెంట్ బిల్లు2026ను పార్లమెంటరీ స్థాయి సంఘానికి సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఆ బిల్లును పాస్ చేస్తూ లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ బిల్లులో ఉన్న అంశాలపై విపక్షాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో జేపీసీకి బిల్లును కమిటీకి పాస్ చేశారు. పార్లమెంటరీ స్థాయి సంఘంలో 21 మంది లోక్‌సభ, పది మంది రాజ్యసభ సభ్యులు ఉంటారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల తొలివారం చివరి రోజున జేపీసీ తన నివేదికను సమర్పిస్తుంది. ఎఫ్సీఆర్ఏ ఎజెండాను పూర్తిగా విత్‌డ్రా చేసుకోవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఆ బిల్లును జేపీసీకి పంపేందుకు ఆసక్తిగా ఉన్నట్లు మంగళవారం ప్రభుత్వం పేర్కొన్న విషయం తెలిసిందే. క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని అనేక క్రైస్తవ సంఘాలు, మీజోరం.. నాగాలాండ్ సీఎంలు, కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే పార్టీలు కూడా ఎఫ్సీఆర్ఏ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. ఈ బిల్లును మార్చి 25వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ద్వారా ఎన్జీవోలు, విదేశీ నిధులపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టనున్నది. ఇండియాలోని కంపెనీలకు, స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి అందుతున్న నిధులపై నియంత్రణకు, పారదర్శకత కోసం కేంద్రం ఈ బిల్లును తీసుకొస్తోంది. ఈ బిల్లు ప్రకారం విదేశాల నుంచి అందుతున్న నిధుల కోసం ఒక ప్రత్యేక పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. విదేశీ సంస్థలకు చెందిన నిధులు, ఆస్తులు, విరాళాల్ని ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. మతపరమైన సంస్తకు చెందిన ఆస్తుల విషయంలో కూడా ఆయా నిర్వహణా సంస్థలు వాటి ఔన్నత్యాన్ని, విశ్వాసాన్ని కాపాడాలి. ఈ విషయంలో ఏదైనా సంస్థ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటారు.

ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఈ బిల్లును తమి ళనాడుతో పాటు మిజోరం వ్యతిరేకిస్తున్నాయి.

# వయసొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ఆస్తి కాదు
## బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** వయసొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ఆస్తి కాదని, వారు తమ జీవితంపై నిర్ణయం తీసు కునేందుకు పూర్తి స్వేచ్ఛ ఉన్న స్వతంత్రులని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు నచ్చిన వ్యక్తితో జీవించేందుకు వెళ్లిన కుమార్తెను తమకు అప్పగించాలంటూ ఓ తల్లి దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. మేజర్ అయిన యువతి తన జీవిత భాగ స్వామిని ఎంచుకునే హక్కును కలిగి ఉంటుందని కోర్టు సమర్థించింది. నాగ్‌పూర్‌కు చెందిన ఓ యువతి 17 ఏళ్ల వయసులో ట్యూషన్‌కు అని చెప్పి ఇంటి నుంచి వెళ్లి ఓ యువకుడితో కలిసి వెళ్లిపోయింది. పోలీసులు ఆమెను



గుర్తించి తల్లికి అప్పగించారు. అయితే కొన్నాళ్ల తర్వాత ఆమె మళ్లీ ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తన కుమార్తెను ఆ యువకుడు అక్రమంగా నిర్బంధించాడంటూ తల్లి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. విచారణ సందర్భంగా కోర్టు నేరుగా ఆ యువతితో మాట్లాడింది. తాను తన ఇష్టప్రకారమే ఆ యువకుడితో కలిసి ఉంటున్నానని, అతనితోనే జీవించాలనుకుంటున్నానని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఆ యువతి మేజర్ అని నిర్ధారించుకున్న న్యాయస్థానం.. ఆమె నిర్ణయాన్ని గౌరవించాలని తెలిపింది. అక్రమ నిర్బంధం అనేది రుజువు కానందున హెబియస్ కార్పస్ పిటిషన్ చెల్లదని స్పష్టంచేస్తూ తల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ ధర్మాసనం కొట్టివేసింది.

# అన్నింటికీ సమాధానం ఇస్తానన్న అమిత్ షా
## భయం లేదన్న రాహుల్ గాంధీ

**ఢిల్లీ:** పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం స్పందించారు. పార్లమెంటుకు వస్తాను. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇస్తాను అని అన్నారు. ప్రతిపక్షాల చర్చ కోసం 24 గంటల సమయం కేటాయిస్తాని తెలిపారు. నీట్ విద్యార్థుల నిరసన అణచివేత, రామ మందిర విరాళాల దుర్వినియోగంపై చర్చించేందుకు అధికారికంగా లేఖ రాయాలని అమిత్ షా సూచించారు. దీనిపై సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

**అమిత్ షా రాజీనామా చేయాలి**

అమిత్ షా ప్రతిపాదనపై రాహుల్ గాంధీ స్పందిస్తూ ఆయనతో చర్చించడానికి మాకేం



భయం లేదని అన్నారు. ఆయన చెప్పే ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షానికి ఆసక్తి లేదని, విద్యార్థుల నిరసన అణచివేతపై సమాధానం చెప్పాలని తెలిపారు. విద్యార్థులపై కాల్పులు ఎవరు జరిపారు. మేకులు ఉన్న లాఠీలతో ఎవరు కొట్టించారు అని రాహుల్ ప్రశ్నించారు. ఈ సంఘటనపై కేంద్ర హోం మంత్రి ఆదేశాలు ఉంటే వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై సమాధానాలు చెప్పేందుకు 20 రోజులుగా అమిత్ షా కనిపించకుండా పోయారని, సమాధానం చెప్పే ధైర్యం లేక సభకు రావడం లేదని అన్నారు.

విద్యార్థులపై లాఠీచార్జితో పాటు రామ మందిర విరాళాల దుర్విని యోగంపై కూడా ప్రశ్నిస్తామని ఏ విష యంలోనూ వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# ఉద్రిక్తంగా ఇరాన్ వార్ నౌకపై హౌతీల దాడి
## కార్గో నౌకపై అమెరికా దాడి ఆరుగురు మృతి



**ఇరాన్:** అమెరికా యుద్ధం మరింత ఉద్రిక్తంగా మారుతోంది. ఇప్పుడీ యుద్ధంలోకి హౌతీలు కూడా చొరబడ్డారు. తాజాగా గల్ఫ్ ఆఫ్ ఒమన్ తీరంలో ఒక నౌకపై హౌతీలు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆరుగురు మరణించినట్లు యెమెన్ వెల్లడించింది. యెమెన్‌లోని ఉగ్రవాద సంస్థ హౌతీస్. ఈ సంస్థకు ఇరాన్ అండగా ఉంటుంది. అందుకే తాజా యుద్ధంలో ఇరాన్ తరఫున ఈ ఉగ్రవాదులు కూడా పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తాము మూడు మిస్సైల్స్ ప్రయోగించినట్లు యెమెన్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ వివరాల ప్రకారం గల్ఫ్ ఆఫ్ ఒమన్ తీరంలో, ఎర్ర సముద్రం వద్ద ఈజిప్టుకు చెందిన తిహమా అనే నౌకపై హౌతీలు మిస్సైల్ దాడి చేశారు. ఈ ఘటనలో నౌకలోని నలుగురు మరణించారు. వీరిలో ముగ్గురు పాకిస్తానీలు, ఒక ఇండోనేసియన్ ఉన్నారు. ఆ తర్వాత ఈ నౌకలోని వారిని రక్షించేందుకు మరో రెస్క్యూ నౌక వచ్చింది. అయితే, ఈ నౌకపై కూడా హౌతీలు దాడి చేశారు. ఈ ఘటనలో మరో రెస్క్యూవర్లు మరణించారు. హౌతీస్ జరిపిన దాడిలో ఇలా ఆరుగురు మరణించారు. అలాగే, ఆయుధాలతో వెళ్తున్న సౌదీ మిలిటరీ నౌకపై కూడా బాబ్ ఎల్–మాందెబ్ వద్ద దాడి చేశామని హౌతీస్ సంస్థ ప్రకటించింది. ఈ దాడిపై సౌదీ అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. మరోవైపు అమెరికా కూడా ఒక కార్గో నౌకపై దాడి చేసింది. పనామాకు చెందిన ఒక కార్గో నౌకకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ స్పందించలేదని, దీంతో అమెరికన్ నేవీకి చెందిన ఎంహెచ్60 హెలికాప్టర్ నుంచి రెండు మిస్సైల్స్ ప్రయోగించామని అమెరికా తెలిపింది. ఈ నౌక ఇరాన్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఈ దాడి చేశామని పేర్కొంది. ఇరాన్ పోర్టులకు ఎలాంటి నౌకలు వెళ్లకుండా జలసంధిని అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలపై నిషేధం ఉన్నప్పటికీ.. పనామా నౌక వెళ్లేందుకు ప్రయత్నించడంతో దాడి చేశామని తెలిపింది. ఇంకోపక్క.. యుద్ధాన్ని ముగించేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిస్తున్నారు. కానీ, తమ షరతులకు అంగీకరించే వరకు యుద్ధం కొనసాగుతుందని, హార్ముజ్ జలసంధిని తెరిచేది లేదని ఇరాన్ అంటోంది. దీంతో ఇంకా వార్ కొనసాగుతోంది.

# డిపో నుంచి కొత్త ఆర్టీసీ బస్సు
## చోరీ తర్వాత ఏం జరిగిందంటే

**ముంబై:** ఆర్టీసీకి చెందిన కొత్త బస్సు డిపో నుంచి చోరీ అయ్యింది. దొంగలు దర్జాగా దానిని డ్రైవ్ చేసుకుని తీసుకెళ్లారు. కొంతదూరం ప్రయాణించిన తర్వాత టైర్ పంక్చర్ కావడంతో ఆ బస్సును వదిలేసి వెళ్లిపోయారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు షాక్ అయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంఎస్‌ఆర్టీసీ)కు చెందిన కొత్త బస్సును జమ్నేర్ ఎస్టీ డిపోలో నిలిపి ఉంచారు. కాగా, సోమవారం అర్ధరాత్రి వేళ కొందరు వ్యక్తులు ఆ డిపోలోకి చొరబడ్డారు. పార్క్ చేసిన కొత్త ఆర్టీసీ బస్సును చోరీ చేశారు. దానిని నడుపుతూ డిపో నుంచి బయటకు తీసు



కెళ్లారు. అయితే కొంతదూరం ప్రయాణించిన తర్వాత ఆ కొత్త బస్సు టైర్ పంక్చర్ అయ్యింది. ఈ నేపథ్యంలో దొంగలు ఒక గ్రామం వద్ద బస్సును వదిలేసి వెళ్లి పోయారు. మరోవైపు డిపో నుంచి కొత్త బస్సు మాయమైనట్లు తెలుసుకుని ఆర్టీసీ అధికా రులు షాక్ అయ్యారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా కొందరు వ్యక్తులు ఆ బస్సును చోరీ చేయడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆ బస్ డిపో నుంచి కొత్త ఆర్టీసీ బస్సు చోరీ కావడంతో అక్కడి భద్రతా లోపాలపై విమర్శలు వెల్లువెత్తాయి.

దొంగలు ఆ డిపో నుంచి కొత్త బస్సును ఎలా బయటకు తీసుకెళ్లగలిగారు, వారిని ఎవరూ ఎందుకు అడ్డుకోలేదు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ అధికారులు దీనిపై అంతర్గత విచారణ జరుపుతున్నారు. కాగా, డిపో నుంచి కొత్త బస్సు చోరీకి సం బంధించిన సీసీటీవీ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఉక్రెయిన్‌తో వివాదం రష్యా తరఫు
## మధ్యవర్తిగా మాజీ సీజేఐ చంద్రచూడ్

రష్యా–ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన ప్రభుత్వరంగ బ్యాంకు 'ఓస్చాడ్‌బ్యాంక్‌తో నెలకొన్న పెట్టుబడుల వివాదంలో రష్యా తమ తరఫు మధ్యవర్తి గా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను నియమించింది. ఈ వివాదంపై 1998లో రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం కింద విచారణ జరుగుతోంది. రష్యా సైనిక చర్యల కారణంగా డొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, జపోరిఝియా ప్రాంతాల్లో తమ ఆస్తులకు, కార్యకలాపాలకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ ఓస్చాడ్ బ్యాంక్ ఈ కేసు దాఖలు చేసింది. ముఖ్యంగా 2022 తర్వాత జరిగిన పరిణామాలతో వందల మిలియన్ డాలర్ల నష్టం జరిగిందని పరిహారం కోరుతోంది. ఈ మేరకు 2025 జూలైలో వివాద పరిష్కారం కోసం రష్యాకు నోటీసులు



పంపినా స్పందన రాకపోవడంతో అంతర్జాతీయ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది.

ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. ఇరుపక్షాల అంగీకారంతో కోస్టారికాకు చెందిన డయాలా జిమెనెజ్ ధర్మాసనానికి అధ్యక్షత వహిస్తున్నారు. ఉక్రెయిన్ బ్యాంకు తరఫున గ్రీక్ ఆర్బిట్రేటర్ స్టవ్రోస్ బ్రెకౌలాకిస్‌ను నియమించారు. ఇప్పుడు రష్యా తమ ప్రతినిధిగా జస్టిస్ చంద్రచూడ్‌ను ఎంపిక చేసింది. గతంలో ఇలాంటి ఇతర వివాదాల్లో రష్యా చేసిన విజ్ఞప్తులను జస్టిస్ చంద్రచూడ్ తిరస్కరించడం గమనార్హం.

అయితే ఈసారి ఆయన నియా మకాన్ని అంగీకరించడంతో ఈ కేసుకు ప్రాధాన్యత ఏర్పడింది.

# కొలంబియా భూకంపం
## 250 దాటిన మృతుల సంఖ్య

**పెరిరా:** కొలంబియాలో భూకంపమృతుల సంఖ్య 250 దాటింది. సోమవారం 7.4 తీవ్రతతో ఆ దేశాన్ని భూకంపం షేక్ చేసిన విషయం తెలిసిందే. పెరిరా, కాలి ప్రాంతాల్లో భారీ సంఖ్యలో భవంతులు నేలమట్టం అయ్యాయి. ఆ శిథిలాల కింద ఇంకా వందల సంఖ్యలో జనం చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. పర్వత ప్రాంతమైన పశ్చిమ కొలంబియాలో ప్రస్తుతం ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి. ఆ ప్రాంతంలో ఉన్న అపార్ట్‌మెంట్లు, ఇండ్లు, స్కూళ్లు, హెల్త్ సెంటర్ల భవనాలన్నీ పగుళ్లు వచ్చాయి. వేర్వేరు నగరాల్లో నమోదు అయిన డేటా ప్రకారం ఇప్పటి వరకు 254 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. పెరిరా సిటీలో 101 మంది మరణించారు. కాలిలో మరో 95 మంది ప్రాణాలు కోల్పోయారు. పసిఫిక్ సముద్రం దిశగా ఉన్న చాకో ప్రాంతంలోని స్థానిక తెగలకు ఇంకా విద్యుత్తు సరఫరా



అందడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాఫీ తోటలన్నీ దెబ్బతిన్నట్లు సమాచారం ఉన్నది. దీంతో నేషనల్ కాఫీ ఫెడరేషన్.. గ్రామీణ కాఫీ తోటల వ్యక్తులతో టచ్‌లో ఉన్నది. నష్టాన్ని అంచనా వేస్తున్నారు. శిథిలాల్లో చిక్కుకున్న అనేక మందిని ఇంకా తొలగిస్తున్నారు.

గురువారం,
ఆగస్టు 13 2026
మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111



# గాయాలు నొప్పులను తగ్గించే దివ్యౌషధం

## పసుపు అధ్యయనంలో వెల్లడి



కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, క్రీడల సమయంలో కలిగే గాయాల వల్ల వచ్చే ఇబ్బందులను తగ్గించేందుకు చాలాకాలంగా పసుపును సహజ ఔషధంగా ఉపయోగిస్తున్నారు. భారతీయ వంటగదిలో సాధారణంగా కనిపించే ఈ మసాలాకు యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఔషధ గుణాలు ఉన్నాయని పలు పరిశోధనలు సూచించాయి. తాజాగా వచ్చిన ఓ అధ్యయనం ప్రకారం.. క్రీడల వల్ల కలిగే కొన్ని గాయాల నొప్పిని తగ్గించడంలో పసుపులోని క్రియాశీల పదార్థం కర్కుమిన్ ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడైంది. యురోపియన్ రివ్యూ ఫర్ మెడికల్ అండ్ ఫార్మకాలాజికల్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, పసుపులో ఉండే కర్కుమిన్ గాయాల వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు గుర్తించారు. దాదాపు మూడు వారాల కంటే తక్కువ వ్యవధిలోనే కర్కుమిన్ తీసుకున్న రగ్బీ క్రీడాకారుల్లో నొప్పి, అసౌకర్యం తగ్గినట్లు అధ్యయనం పేర్కొంది. ఈ ప్రభావం పారాసిటమాల్, ఐబుప్రోఫెన్ వంటి సాధారణ నొప్పి నివారణ మందులతో పోల్చదగినదిగా ఉన్నట్లు వెల్లడించింది.

**రగ్బీ క్రీడాకారులపై పరిశీలన..**

ఈ పరిశోధన కోసం ఇటలీలోని మిలాన్ నగరానికి దక్షిణంగా ఉన్న పియాచెంజా క్లబ్‌కు చెందిన 50 మంది రగ్బీ క్రీడాకారులను పరిశీలించారు. వీరంతా ఎముకలు లేదా కండరాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నవారు. పరిశోధకులు వారిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపులోని క్రీడాకారులకు రోజుకు రెండు సార్లు ఒక గ్రాము కర్కుమిన్ ఎక్స్‌ట్రాక్ట్ టాబ్లెట్లను గరిష్ఠంగా 10 రోజుల పాటు ఇచ్చారు. మరో గ్రూపులోని వారికి నొప్పి నివారణ మందులను అందించారు. ఈ రెండు గ్రూపులను పరిశీలించిన తర్వాత, కర్కుమిన్ తీసుకున్నవారిలో గాయాల వల్ల కలిగే నొప్పి, అసౌకర్యం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. పసుపుకు పసుపు రంగును అందించే కర్కుమిన్ దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రధాన కారణంగా భావిస్తారు. శరీరంలో వాపును తగ్గించడంలో ఇది సహాయపడే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందువల్ల తీవ్రమైన శారీరక శ్రమతో సంబంధం ఉన్న ఎముకలు, కండరాల సమస్యల్లో కర్కుమిన్ ఆధారిత సహజ ఉత్పత్తులు నొప్పిని తగ్గించేందుకు ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయం కాదు..**

కర్కుమిన్‌ను కీళ్ల వాపు, ఆర్థరైటిస్, గుండె సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య పరిస్థితుల్లో సహజ పరిష్కారంగా ఉపయోగించవచ్చనే ఆసక్తి చాలాకాలంగా ఉంది. అయితే ఈ అధ్యయనంలో ప్రధానంగా క్రీడాకారుల్లో ఎముకలు, కండరాలకు సంబంధించిన సమస్యలు, వాటి వల్ల కలిగే నొప్పిపైనే దృష్టి పెట్టారు. కర్కుమిన్ తీసుకున్నవారు సూచించిన చికిత్సను కొనసాగించే అవకాశం కూడా ఎక్కువగా ఉన్నట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. అయితే పసుపు లేదా కర్కుమిన్‌ను సాధారణ నొప్పి నివారణ మందులకు ప్రత్యామ్నాయంగా స్వయంగా ఉపయోగించడం కంటే, వైద్యుల సలహాతో తీసుకోవడం మంచిది. గతంలో జరిగిన కొన్ని పరిశోధనలు పసుపులోని కర్కుమిన్ జ్ఞాపకశక్తి, డిప్రెషన్ వంటి అంశాలపై కూడా ప్రభావం చూపిస్తుందని సూచించాయి. అయితే ఈ పరిశోధన ప్రధానంగా క్రీడా గాయాలు, ఎముకలు, కండరాల నొప్పి, వాపు తగ్గింపుపైనే దృష్టి పెట్టింది.

**జీర్ణ సమస్యలకు సైతం చెక్..**

పసుపు వినియోగానికి భారత్, చైనాలో వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఆయుర్వేదంలో కూడా పసుపుకు ఎంతోకాలంగా ప్రాధాన్యం ఉంది. జీర్ణక్రియకు సహాయపడటం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడం వంటి ప్రయోజనాలు పసుపుతో ముడిపడి ఉన్నాయి. అలాగే పసుపులోని కొన్ని పదార్థాలకు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నట్లు కూడా నిపుణులు చెబుతున్నారు. ఇవి రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పసుపులోని కర్కుమిన్ క్రీడల సమయంలో కలిగే కొన్ని ఎముకలు, కండరాల సమస్యల వల్ల వచ్చే నొప్పి, వాపులను తగ్గించడంలో ఉపయోగపడే అవకాశం ఉంది. అయితే పసుపు అన్ని రకాల గాయాలకు లేదా నొప్పులకు నొప్పి నివారణ మందుల కంటే మెరుగైనదని నిరారించడానికి మరింత విస్తృతమైన పరిశోధనలు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# రూమ్ ఫ్రెషనర్లతో ఆరోగ్యానికి ముప్పా

## నిపుణులు ఏం చెబుతున్నారంటే




చాలా మంది ఇళ్లలో రూమ్ ఫ్రెషనర్ల వాడకం పెరిగింది. ఇంట్లో దుర్వాసనను తొలగించేందుకు, బంధువులు వచ్చినప్పుడు గది ఆహ్లాదకరమైన వాసనతో ఉండేందుకు వీటిని ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం రూమ్ ఫ్రెషనర్లు వివిధ రకాల సువాసనల్లో అందుబాటులో ఉన్నాయి. వీటిని ఇళ్లలోనే కాకుండా కార్లు, ఇతర వాహనాల్లోనూ విరివిగా ఉపయోగిస్తున్నారు. స్టోర్ రూమ్, బాత్రూమ్ వంటి ప్రదేశాల్లో అప్పుడప్పుడు రూమ్ ఫ్రెషనర్ ఉపయోగించడం వల్ల పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అయితే, మనం ఎక్కువ సమయం గడిపే గదుల్లో వీటిని తరచుగా ఉపయోగించడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. కృత్రిమ సువాసనలను ఎక్కువగా, ఎక్కువ కాలం పీల్చడం వల్ల కొంత మందిలో అలర్జీలు, శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు.

**ఎక్కువగా వాడితే ఏం జరుగుతుంది**

కొన్ని రూమ్ ఫ్రెషనర్లలో థాలేట్స్ వంటి రసాయనాలు, అలాగే అస్థిర సేంద్రియ సమ్మేళనాలు ఉండవచ్చు. సువాసన ఎక్కువ సేపు నిలిచేలా చేయడానికి వీటిని ఉపయోగిస్తారు. కొన్ని ఉత్పత్తుల లేబుళ్లపై థాలేట్స్ అనే పేరును నేరుగా పేర్కొనకుండా ఐజూ, ఐదీూ లేదా ప్లాస్టిసైజర్లు వంటి పేర్లతో పేర్కొనే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి.

ఈ రసాయనాలకు ఎక్కువ కాలం గురికావడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన వ్యక్తులు, పిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

**స్ప్రేల్లో ఉండే రసాయనాలతో జాగ్రత్త**

కొన్ని ఎయిర్ ఫ్రెషనర్ స్ప్రే క్యాన్లలో బ్యూటేన్, ఐసోబ్యూటేన్, ప్రొపేన్ వంటి వాయువులను ఉపయోగిస్తారు. ఇవి సువాసనను గది అంతటా స్ప్రే చేయడానికి ఉపయోగపడతాయి. వీటిని ఎక్కువగా పీల్చడం వల్ల కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, వికారం వంటి సమస్యలు కనిపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**తలనొప్పి, దగ్గు, శ్వాస సమస్యలు రావచ్చు**

కొన్ని రకాల కృత్రిమ సువాసనలకు సున్నితంగా ఉండే వ్యక్తుల్లో తలనొప్పి, వికారం, కళ్లు తిరగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అలాగే ముక్కు కారడం, ముక్కులో మంట, తుమ్ములు, దగ్గు వంటి లక్షణాలు కూడా కనిపించవచ్చు. వీటిని నిర్లక్ష్యం చేస్తే ఛాతీలో బిగుతుగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రూమ్ ఫ్రెషనర్లు, అగరబత్తులు, కాయిల్స్ వంటి వాటిని నిరంతరం ఉపయోగించకుండా ఉండటం మంచిది


**ఏం చేయాలి?**

ఇంట్లో దుర్వాసనను కప్పిపుచ్చేందుకు రూమ్ ఫ్రెషనర్లను తరచుగా ఉపయోగించడం కంటే, దుర్వాసనకు అసలు కారణాన్ని గుర్తించి తొలగించడం మంచిది.

గదుల్లో సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. కిటికీలు తెరిచి స్వచ్ఛమైన గాలి లోపలికి వచ్చేలా చేయాలి. రూమ్ ఫ్రెషనర్లు ఉపయోగించాల్సి వస్తే తక్కువ పరిమాణంలో, అప్పుడప్పుడు మాత్రమే ఉపయోగించడం మంచిది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అలర్జీలు లేదా శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు కృత్రిమ సువాసనలకు ఎక్కువగా గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

# జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా ఊబకాయానికి

## కారణమవుతాయా అధ్యయనంలో ఏం తేలింది



మన శరీర ఆరోగ్యంపై పేగుల్లో ఉండే సూక్ష్మజీవుల ప్రభావం ఎంత ముఖ్యమో ఇటీవలి పరిశోధనలు మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. జీర్ణవ్యవస్థలో ఉండే ఈ బ్యాక్టీరియా సమూహాన్ని గట్ మైక్రోబయోటా అంటారు. ఇవి మన జీవక్రియపై ప్రభావం చూపడమే కాకుండా ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులు, టైప్-2 మధుమేహం వంటి సమస్యలతో కూడా సంబంధం కలిగి ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కొంతమంది వ్యక్తుల్లో పేగుల్లో ఉండే కొన్ని రకాల బ్యాక్టీరియా ఊబకాయం వచ్చే అవకాశాన్ని పెంచుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. రక్తంలో ఉండే కొన్ని అమైనో ఆమ్లాలు ఒకవైపు ఊబకాయంతో, మరోవైపు పేగుల్లోని సూక్ష్మజీవుల కూర్పుతో సంబంధం కలిగి ఉన్నట్లు పరిశోధనలో వెల్లడైంది. గట్ బ్యాక్టీరియాపై ఇప్పటివరకు జరిగిన అనేక పరిశోధనలు జంతువులపై నిర్వహించినవే. అందువల్ల వాటి ఫలితాలను నేరుగా మనుషులకు వర్తింపజేయలేమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. అలాగే ఒక వ్యక్తికి ఆరోగ్యకరంగా ఉండే పేగు బ్యాక్టీరియా కూర్పు మరొక వ్యక్తికి కూడా అదే విధంగా ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పలేం. అయినప్పటికీ గట్ మైక్రోబయోటా మన ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుందనే ఆధారాలు క్రమంగా పెరుగుతున్నాయి.

**4 రకాల బ్యాక్టీరియాతో సంబంధం..**

స్వీడన్‌లోని ల్యాండ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు రక్తంలో ఉండే ఏ మెటాబోలైట్లు ఊబకాయంతో సంబంధం కలిగి ఉన్నాయో తెలుసుకునేందుకు అధ్యయనం నిర్వహించారు. అలాగే ఊబకాయంతో సంబంధం ఉన్న ఈ మెటాబోలైట్లు మల నమూనాల్లో కనిపించే పేగు బ్యాక్టీరియా కూర్పుతో ఏమైనా సంబంధం కలిగి ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. ఈ పరిశోధనలో 674 మంది పాల్గొనేవారి రక్త ప్లాస్మా, మల నమూనాలను విశ్లేషించారు. వారి బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)తో సంబంధం ఉన్న 19 రకాల మెటాబోలైట్లను పరిశోధకులు గుర్తించారు. వీటిలో గ్లుటమేట్, అలాగే బ్రాంచ్డ్-చైన్, అరోమాటిక్ అమైనో ఆమ్లాలు (బీసీఏఏ) ఊబకాయంతో అత్యంత బలమైన సంబంధాన్ని కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఊబకాయంతో సంబంధం ఉన్న ఈ మెటాబోలైట్లు పేగుల్లోని నాలుగు రకాల బ్యాక్టీరియాలతో కూడా సంబంధం కలిగి ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. వీటిలో బ్లాటియా, డోరియా, రూమినోకాకస్ అనే బ్యాక్టీరియాలు లాక్నోస్పిరేసీ కుటుంబానికి చెందినవి కాగా, ఎస్‌హెచ్‌ఏ98 మరో రకమైన బ్యాక్టీరియాగా గుర్తించారు.

**బ్యాక్టీరియా కారణమా.**

బీఎంఐలో కనిపించిన తేడాలకు ప్రధానంగా గ్లుటమేట్, బీసీఏఏ స్థాయిల్లోని వ్యత్యాసాలు కారణమయ్యే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. దీనివల్ల రక్తంలోని మెటాబోలైట్లు, పేగుల్లోని బ్యాక్టీరియా ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కలిగి ఉంటాయని అర్థమవుతోంది. అవి పూర్తిగా స్వతంత్రంగా పనిచేయవని పరిశోధన సూచించింది. ఈ అధ్యయనంలో ఊబకాయంతో అత్యంత బలమైన సంబంధం కలిగి ఉన్న అంశంగా గ్లుటమేట్ ను గుర్తించారు. గతంలో జరిగిన కొన్ని పరిశోధనలు కూడా గ్లుటమేట్ స్థాయిలకు ఊబకాయానికి మధ్య సంబంధం ఉంటాయని సూచించాయి. అలాగే బీసీసీఏ స్థాయిలను భవిష్యత్తులో టైప్-2 మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాన్ని అంచనా వేయడంలో ఉపయోగించినట్లు పరిశోధకులు పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు పేగుల్లోని బ్యాక్టీరియా కూర్పు, రక్తంలోని మెటాబోలైట్లు, ఊబకాయం మధ్య ఉన్న సంబంధాన్ని మరింతగా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. భవిష్యత్తులో పేగుల్లోని బ్యాక్టీరియా కూర్పును మార్చడం ద్వారా ఊబకాయం, దానికి సంబంధించిన జీవక్రియ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గించగలమా అనే అంశంపై మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు. అయితే పేగుల్లో ఆరోగ్యకరమైన సాధారణ బ్యాక్టీరియా కూర్పు ఎలా ఉండాలి, దాని పై ప్రభావం చూపే అంశాలు ఏమిటి అనే విషయాలను ముందుగా పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. అందువల్ల గట్ బ్యాక్టీరియా, ఊబకాయం మధ్య సంబంధంపై పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా ఏ ఒక్క బ్యాక్టీరియాను ఊబకాయానికి ప్రత్యక్ష కారణంగా పేర్కొనడం సాధ్యం కాదని నిపుణులు తెలియజేస్తున్నారు.

# కీటోజెనిక్ డైట్ అంటే ఏమిటి భారతీయులకు ఇది సెట్ అవుతుందా

కీటోజెనిక్ డైట్.. ప్రస్తుతం బరువు తగ్గాలనుకునే వారిలో బాగా ప్రాచుర్యం పొందిన ఆహార విధానం. హాలీవుడ్, బాలీవుడ్‌కు చెందిన పలువురు సెలబ్రిటీలు తమ శరీర ఆకృతిని మార్చుకోవడానికి ఈ డైట్‌ను అనుసరిస్తున్నట్లు వార్తలు వస్తుంటాయి. అయితే కీటో డైట్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, దుష్ప్రభావాలపై ఇప్పటికీ చర్చ కొనసాగుతోంది. బరువు తగ్గడానికి ఈ డైట్‌ను ప్రారంభించే ముందు దాని గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకోవడం అవసరం. కీటోజెనిక్ డైట్‌లో కార్బొహైడ్రేట్ల పరిమాణాన్ని గణనీయంగా తగ్గించి, కొవ్వుల వినియోగాన్ని పెంచుతారు. సాధారణంగా శరీరం శక్తి కోసం కార్బొహైడ్రేట్లను ఉపయోగిస్తుంది. అయితే కార్బొహైడ్రేట్లు తక్కువగా లభించినప్పుడు శరీరం నిల్వ ఉన్న కొవ్వును శక్తి కోసం ఉపయోగించడం ప్రారంభిస్తుంది. ఈ ప్రక్రియను కీటోసిస్ అంటారు. దీని ద్వారా బరువు తగ్గే అవకాశం ఉంటుందని కీటో డైట్ భావన.

**ఏ కొవ్వు పడితే అది కాదు..**

అయితే కీటో డైట్‌లో కొవ్వులు ఎక్కువగా తీసుకోవాలంటే ఏ కొవ్వు పడితే అది తీసుకోవచ్చని కాదు. చీజ్, వెన్న, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ వంటి అధిక కొవ్వు, ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే అవకాడో వంటి మొక్కల ఆధారిత ఆరోగ్యకరమైన కొవ్వులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే కీటోజెనిక్ డైట్‌లో చీజ్‌కు కూడా ముఖ్యమైన స్థానం ఉంది. ముఖ్యంగా ఫెటా చీజ్‌ను ఇందులో చేర్చుకోవచ్చు. ఫెటా చీజ్ సాధారణంగా గొర్రె పాలతో తయారు చేసే ఉప్పునీటిలో ఉంచిన పెరుగు చీజ్. అనేక ఇతర రకాల చీజ్‌లతో పోలిస్తే ఇందులో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. 100 గ్రాముల ఫెటా చీజ్‌లో సుమారు 21 గ్రాముల కొవ్వు ఉంటుంది. కొవ్వుతోపాటు కాల్షియం, ప్రోటీన్ కూడా ఇందులో లభిస్తాయి. కీటో డైట్‌లో కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. కార్బొహైడ్రేట్లు త్వరగా జీర్ణమై కడుపు ఖాళీ అయ్యే అవకాశం ఉండగా, కొవ్వులు ఎక్కువసేపు జీర్ణమవుతాయి. కొవ్వులు, ప్రోటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల సంతృప్తి భావన ఎక్కువసేపు ఉండి, తద్వారా తక్కువగా తినే అవకాశం ఉంటుంది.

**భారతీయులకు సెట్ అవుతుందా**

అయితే భారతీయుల ఆహార విధానాన్ని దృష్టిలో ఉంచుకుంటే కీటో డైట్‌ను అనుసరించడం అంత సులభం కాదని పేర్కొంటున్నారు. భారతీయులు సాధారణంగా బియ్యం, ఇతర ధాన్యాలు, పప్పులు, కాయధాన్యాలు, మిల్లెట్లు వంటి కార్బొహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలపై ఎక్కువగా ఆధారపడతారు. మాంసాహారాన్ని కూడా అధిక పరిమాణంలో తీసుకోవడం సాధారణం కాదు. అందువల్ల భారతీయ ఆహార విధానానికి కీటో డైట్ సరిపోదని పోషకాహార నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కార్బొహైడ్రేట్లను చాలా తక్కువగా తీసుకునే సమయంలో తగినంత ద్రవాలు తీసుకోకపోతే కిడ్నీల్లో లేదా గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అలాగే ధాన్యాలు, గింజలు, విత్తనాలు, పప్పు ధాన్యాలను పూర్తిగా తగ్గించడం లేదా తొలగించడం వల్ల ఫైబర్, కాల్షియం, పొటాషియం, సెలీనియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు శరీరానికి తగినంతగా అందవు. అందువల్ల కీటోజెనిక్ డైట్‌ను స్వయంగా ప్రారంభించడం కంటే ముందుగా అర్హత కలిగిన పోషకాహార నిపుణుడిని సంప్రదించడం మంచిది. లోపించే అవకాశం ఉంటుంది. కాబట్టి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి, ఆహారపు అలవాట్లు, శరీర అవసరాలను పరిగణనలోకి తీసుకున్నఅనుసరించాలి.

# మనసుకు ప్రశాంతత కావాల

## ఈ జపనీస్ టెక్నిక్స్ ట్రై చేయండి




ఆరోగ్యంగా ఉండేందుకు శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో.. మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యం. రోజువారీ జీవితంలో పని ఒత్తిడి, ఆందోళన, అనవసర ఆలోచనలు మనపై ప్రభావం చూపుతుంటాయి. వీటిని తగ్గించుకుని మానసిక ప్రశాంతత పొందేందుకు జపాన్‌లో కొన్ని సులభమైన పద్ధతులను పాటిస్తుంటారు. అవేంటో చూద్దాం..

**ఆలోచనలను గమనించండి**

ఖాళీగా కాసేపు కూర్చుంటే చాలు.. రకరకాల ఆలోచనలు మనసులోకి వస్తుంటాయి. ఇవి మన ప్రశాంతతను దెబ్బతీస్తాయి. ఇలాంటి ఆలోచనలను నియంత్రించేందుకు జపాన్‌లో 'జాజెన్' అనే ధ్యాన పద్ధతిని పాటిస్తారు. ప్రశాంతమైన ప్రదేశంలో వెన్నెముక నిటారుగా ఉంచుకుని కూర్చోవాలి. చేతులను ముందుకు ఉంచుకోవాలి. కళ్లను పూర్తిగా మూసుకోకుండా సగం మూసి, సగం తెరిచి ఉంచాలి. ఇలా కూర్చున్నప్పుడు మనసులోకి ఎలాంటి ఆలోచనలు వచ్చినా వాటిని మంచివి, చెడ్డవి అని నిర్ణయించకుండా అలాగే గమనించాలి.అదే సమయంలో నెమ్మదిగా శ్వాస తీసుకుని వదులుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల మనసును వేధించే ఆలోచనలపై వెంటనే స్పందించకుండా ఉండే అలవాటు ఏర్పడుతుంది. క్రమంగా ఒత్తిడి, ఆందోళన తగ్గి మనసు ప్రశాంతంగా మారడానికి ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సమయం ఈ పద్ధతిని సాధన చేస్తే మానసిక ప్రశాంతతను పొందవచ్చని చెబుతున్నారు.

**లోపాలను అంగీకరించండి!**

ప్రతి మనిషిలోనూ ఏదో ఒక లోపం ఉంటుంది. అయితే చాలామంది తమ లోపాల గురించే ఎక్కువగా ఆలోచిస్తూ బాధపడుతుంటారు. దీనివల్ల ఆత్మవిశ్వాసం తగ్గడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా దూరమవుతుంది.అందుకే మనలోని లోపాలను కూడా జీవితంలో ఒక భాగంగా అంగీకరించాలని జపనీస్ సంస్కృతిలోని 'కింట్సుగి' భావన చెబుతుంది. జపాన్‌లో పగిలిపోయిన వస్తువులను పడేయకుండా వాటిని ప్రత్యేకమైన పద్ధతిలో అతికించి, పగుళ్లు కనిపించేలా మరింత అందంగా తయారు చేస్తారు. అంటే.. ఆ పగుళ్లను లోపంగా కాకుండా ఆ వస్తువును ప్రత్యేకంగా చూస్తారు.అదే విధంగా మనలోని లోపాలను కూడా అంగీకరించి, వాటిని మన ప్రత్యేకతగా భావించాలని ఈ భావన సూచిస్తుంది. ఇలా సానుకూల దృక్పథాన్ని అలవర్చుకుంటే మనసు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది.

**ప్రశాంత వాతావరణంలో కాసేపు గడపండి**

మనసు ప్రశాంతంగా లేకపోయినా లేదా ఒత్తిడిగా అనిపించినా చాలామంది దేవాలయానికి వెళ్లి కొంత సమయం గడుపుతుంటారు. అక్కడ ప్రశాంతంగా కూర్చోవడం, ప్రార్థన చేయడం, ధ్యానం చేయడం వల్ల మనసుకు ఉపశమనం లభిస్తుందని భావిస్తారు.జపాన్‌లోని 'ఒటెరా థెరపీ' కూడా ఇలాంటి భావనతోనే ఉంటుంది. అయితే అక్కడి బౌద్ధ దేవాలయాలకు కేవలం సమస్యలు ఎదురైనప్పుడు మాత్రమే కాకుండా రోజువారీ జీవితంలో కూడా కొంత సమయం కేటాయిస్తారు.దేవాలయానికి వెళ్లి ప్రశాంతమైన ప్రదేశంలో కూర్చోవడం, ప్రార్థనలు చేయడం, ధ్యానం చేయడం, యోగా వంటి సాధనలు చేయడం వంటివి చేస్తారు. ఇలా కొంత సమయం ప్రశాంతంగా గడపడం వల్ల రోజువారీ ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం పొందడంతో పాటు తమ గురించి తాము ఆలోచించుకునే అవకాశం లభిస్తుంది.జీవితంలో ఏ విషయాలు ముఖ్యమైనవి ఏవి అనవసరమైనవి? మనం ఎక్కడ తప్పు చేస్తున్నాం? వంటి విషయాలను ఆలోచించుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని చెబుతారు. మనల్ని మనం అర్థం చేసుకుని, అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఈ విధానం సూచిస్తుంది.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
గురువారం, ఆగస్టు 13 2026





# పెళ్లి చేసుకున్న ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రోనాల్డో



**లిస్టన్:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రోనాల్డోపెళ్లి చేసుకున్నాడు. పదేళ్లుగా కలిసి జీవిస్తున్న తన ప్రియురాలు జార్జియానా రోడ్రిగేజ్‌ను అతను మ్యారేజ్ చేసుకున్నాడు. ఆ జోడీ ఇప్పుడు అధికారికంగా భార్యాభర్తలు అయ్యారు. రాజధాని లిస్బన్‌కు సమీపంలో ఉన్న కాస్‌కేయస్ అనే కోస్టల్ పట్టణంలో పెళ్లి వేడుక జరిగింది. ఈ మ్యారేజీకి అతని అయిదుగురు పిల్లలు కూడా హాజరయ్యారు. రింగులు మార్చుకున్న పిక్స్‌ను ఆ ఇద్దరూ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లలో పోస్టు చేశారు.

మాడ్రిడ్‌లో కలుసుకున్న ఆ జోడీ గత పదేళ్లుగా కలిసి ఉంటోంది. క్రిస్టియానో రోనాల్డో వయసు 41 ఏళ్లు. అయిదు సార్లు అతను బెస్ట్ ఫుట్‌బాల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. క్రీడారంగంలో హై ప్రొఫైల్ స్టార్‌గా నిలిచాడు. ఇటీవల అమెరికా వేదికగా జరిగిన ఫుట్‌బాల్ వరల్డ్‌కప్‌లోనూ అతను ఆడాడు. రికార్డు స్థాయిలో ఆరోసారి అతను వరల్డ్‌కప్‌లో ప్రాతినిధ్యం వహించాడు.

# ఈసారి కొత్తగా

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక హాకీ వరల్డ్‌కప్ మరో మూడు రోజుల్లో ఆరంభం కానుంది. 51 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించడానికి భారత పురుషుల జట్టు కూడా సన్నద్ధమవుతోంది. అయితే, నెదర్లాండ్స్, బెల్జియం సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా ఈవెంట్ ఫార్మాట్‌లో చెప్పుకోదగ్గ మార్పులు చేయడం విశేషం. గత టోర్నీకి భిన్నంగా సంప్రదాయంగా నిర్వహించే క్వార్టర్ ఫైనల్స్‌ను కొత్త ఫార్మాట్‌లో తొలగించారు. 16 జట్లు పాల్గొంటున్న టోర్నీలో నాలుగేసి జట్లను నాలుగు గ్రూపులు ఎ, బి, సి, డిలుగా వర్గీకరించారు. గ్రూప్-డిలో భారత్‌తోపాటు ఇంగ్లండ్, పాకిస్థాన్, వేల్స్ జట్లున్నాయి. గతంలోలా క్వార్టర్స్ నాకౌట్ మ్యాచ్‌లు లేవు. బదులుగా టోర్నీని మూడు స్థాయిల్లో నిర్వహిస్తారు. టోర్నీ ఈనెల




15 నుంచి 30వరకు జరుగుతుంది.

ఇందులో ప్రతి టీమ్.. తొలి దశలో ఎదుర్కొనని ప్రత్యర్థులతో మూడేసి మ్యాచ్‌లు ఆడనుంది. అంతేకాకుండా లీగ్ దశలో ముందంజ వేసిన రెండో జట్టుపై ఫలితం ద్వారా లభించిన పాయింట్లు కూడా ఇక్కడ కలవనున్నాయి. అంటే, గ్రూప్ దశలో ఇంగ్లండ్‌పై భారత్ గెలిచి, ఆ రెండు జట్లూ రెండో రౌండ్‌కు చేరితే.. ఆ పాయింట్లను మనోళ్లు తర్వాతి దశలో కూడా క్యారీ చేస్తారు. ఒకరకంగా ఇది ఆ జట్టుకు అదనపు ప్రయోజనంగా మారుతుంది.

# రేప్ కేసులో క్రికెటర్ పోరెల్ అరెస్ట్




**కోల్‌కతా:** లైంగిక వేధింపుల కేసులో బెంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్‌ను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించే 23 ఏళ్ల పోరెల్‌పై జూన్‌లోనే కర్ణాటకకు చెందిన వైద్య విద్యార్థిని ఫిర్యాదు చేసింది. మూడేళ్లుగా తామిద్దరం రిలేషన్‌షిపలో ఉన్నట్టు, పెళ్లి పేరుతో లైంగికంగా వాడుకుని ముఖం చాటేయడంతో పాటు బెదిరింపులకు దిగాడని హుగ్లీ లోని మోగ్రా పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. అలాగే అక్రమంగా నిర్బంధించి ఆహారం ఇవ్వకుండా ఒంటరిగా ఉంచాడని, దీంతో బలహీనపడి నడవలేని స్థితికి చేరినట్టు ఆవేదన చెందింది. ఇదే విషయమై న్యాయం చేయాలని ఆమె కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, వెంటనే క్రికెటర్‌ను అరెస్ట్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో హుగ్లీ పోలీసులు సోమవారం రాత్రి అభిషేక్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చారు.

**ఎవరీ పోరెల్?**

వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 2023 నుంచి ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. 35 మ్యాచ్‌ల్లో 765 పరుగులు చేసిన తను డీసీ తరఫున కీలక బ్యాటర్‌గా రాణిస్తున్నాడు. ఇక స్వరాష్ట్రం బెంగాల్ తరఫున 2021-22 సీజన్‌లో ఫస్ట్‌క్లాస్ అరంగేట్రం చేసిన పోరెల్, 23 లిస్ట్ 'ఎ' మ్యాచ్‌లు ఆడాడు. గతంలో భారత్ 'ఎ' తరపున ఇంగ్లండ్, ఆసీస్ పర్యటనకు వెళ్లాడు.

# రెజ్లర్ సుశీల్ కుమార్‌కు బెయిల్ నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ:** ఒలింపిక్ రెజ్లర్ సుశీల్ కుమాంకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. మాజీ జూనియర్ జాతీయ రెజ్లింగ్ చాంపియన్ సాగర్ ధంకర్ మర్డర్ కేసులో సుశీల్ కుమార్ శిక్ష అనుభవిస్తున్నాడు. ఆగస్టు 6వ తేదీన రెజ్లర్ సుశీల్ కుమార్ బెయిల్ దరఖాస్తును జస్టిస్ పురుషేంద్ర కుమార్ డిస్మిస్ చేశారు. అరెస్టు చేయడానికి ముందు అతని ప్రవర్తన, నేరం తీవ్రత, సాక్ష్యులను ప్రభావితం చేసే సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బెయిల్‌ను



నిరాకరిస్తున్నట్లు గతంలో సుప్రీంకోర్టు కూడా పేర్కొన్నది. ఈ కేసులో రెజ్లర్ సుశీల్ తీవ్రమైన నేరానికి పాల్పడినట్లు జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు.

ముందుగా ప్లాన్ చేసి హత్య చేశారని, ఆ మర్డర్‌కు చెందిన ఆయు ధాన్ని రికవరీ చేశారని, వీడియో ఆధారాలు కూడా ఉన్నట్లు జడ్జి తన తీర్పులో తెలిపారు. ఢిల్లీ పోలీసులు, బాధిత రెజ్లర్ ధంకర్ తండ్రి కూడా బెయిల్ దరఖాస్తును వ్యతిరేకించారు.

# పిల్లలు చేసే ఈ 5 తప్పులను అస్సలు నిర్లక్ష్యం చేయకండి




ఆచార్య చాణక్యుడి ప్రకారం.. కుటుంబ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పిల్లల పెంపకం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. చిన్నతనంలో పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించకపోతే, అవే భవిష్యత్తులో వారి వ్యక్తిత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు వారి ప్రవర్తన, అలవాట్లను గమనిస్తూ ఉండాలి. పిల్లలు చేసే కొన్ని తప్పులను చిన్నవిగా భావించి వదిలేయకుండా, చిన్నతనంలోనే వాటి గురించి వారికి అర్థమయ్యేలా చెప్పడం మంచిది.

**అబద్ధాలు చెప్పే అలవాటు**

పిల్లలు మొదట చిన్న విషయాలకు అబద్ధాలు చెప్పడం ప్రారంభించవచ్చు. తిట్లు లేదా శిక్ష నుంచి తప్పించుకోవడానికి అబద్ధం చెప్పే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు దాన్ని పట్టించుకోకుండా వదిలేస్తే, తప్పించుకోవడానికి అబద్ధం చెప్పడం సరైనదేనని పిల్లలు భావించే ప్రమాదం ఉంది.

క్రమంగా ఈ అలవాటు పెరిగితే అది వారి వ్యక్తిత్వంలో భాగమయ్యే అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో వారు చెప్పే మాటలను ఇతరులు నమ్మడం కూడా కష్టమవుతుంది. అందుకే పిల్లలు అబద్ధం చెప్పినప్పుడు వెంటనే కోపంతో శిక్షించడం కంటే, నిజం చెప్పడం ఎందుకు ముఖ్యమో ప్రశాంతంగా వివరించడం మంచిది.

**అతిగా మొండితనం, కోపాన్ని పట్టించుకోండి**

పిల్లలు కొంత మొండిగా ప్రవర్తించడం, చిన్న విషయాలకు కోపం తెచ్చుకోవడం సహజమే. అయితే అది అతిగా మారితే మాత్రం తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. తమకు కావాల్సిన వస్తువు దక్కకపోతే ఏడవడం, అరవడం, వస్తువులు విసరడం, పెద్దలతో వాదించడం వంటి ప్రవర్తనను ప్రతిసారీ సమర్థించడం మంచిది కాదు. పిల్లలు కోపం లేదా మొండితనంతో తమ కోరికలు నెరవేర్చుకోవచ్చని భావించే అవకాశం ఉంటుంది.

అందుకే పిల్లలు కోపంగా ఉన్నప్పుడు వారి మాటను అర్థం చేసుకుంటూనే, ప్రతి విషయంలో మొండిగా ప్రవర్తించడం సరైనది కాదని వారికి చెప్పాలి. చిన్నతనం నుంచే కోపాన్ని నియంత్రించుకోవడం నేర్పించాలి.

**ఇతరులను గౌరవించకపోవడం**

పిల్లలు పెద్దలతో, ఇంట్లో పనిచేసే వారితో లేదా తమకంటే చిన్నవారితో ఎలా మాట్లాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలి. ఎవరినైనా అమర్యాదగా మాట్లాడినా, అవమానించినా దాన్ని సరదాగా తీసుకోకూడదు. ఇతరులను గౌరవించడం, మర్యాదగా మాట్లాడడం, ఎదుటివారి భావాలను అర్థం చేసుకోవడం వంటి విలువలను చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పించాలి. తల్లిదండ్రులు పిల్లల తప్పులను పదేపదే పట్టించుకోకుండా వదిలేస్తే, ఇతరులను అగౌరవపరచడం తప్పు కాదనే భావన వారికి కలగవచ్చు.

**ఇతరుల వస్తువులను అనుమతి లేకుండా తీసుకోవడం**

పిల్లలు కొన్నిసార్లు స్నేహితుల పెన్సిళ్లు, బొమ్మలు లేదా ఇతర వస్తువులను అనుమతి లేకుండా ఇంటికి తీసుకురావచ్చు. తల్లిదండ్రులు దీనిని చిన్న విషయం అనుకుని వదిలేయకూడదు. ఇతరుల వస్తువులను వారి అనుమతి లేకుండా తీసుకోవడం సరైనది కాదని పిల్లలకు స్పష్టంగా చెప్పాలి. అది తమకు నచ్చిన వస్తువైనా ముందుగా యజమాని అనుమతి తీసుకోవాలని నేర్పించాలి. చిన్న వయసులోనే ఈ విషయాన్ని అర్థం చేసుకునేలా చేస్తే మంచి అలవాట్లు ఏర్పడతాయి.

**సోమరితనం, సమయాన్ని వృథా చేయడం**

సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరం. పిల్లలు చదువు, ఆటలు, నిద్ర వంటి రోజువారీ పనులను క్రమం లేకుండా చేస్తూ.. ఒక పని చేయాల్సిన సమయంలో మరో పని చేస్తూ ఉంటే తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. 'ఈ రోజు చేయాల్సిన పని రేపు చేద్దాం' అనే అలవాటు క్రమంగా సోమరితనానికి దారితీయవచ్చు. అందుకే పిల్లలకు చదువు, ఆటలు, భోజనం, నిద్రకు సరైన సమయాన్ని కేటాయిస్తూ ఒక క్రమబద్ధమైన దినచర్యను అలవాటు చేయాలి.

**పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం**

పిల్లలు చేసే ప్రతి తప్పుకూ శిక్షించడం పరిష్కారం కాదు. వారి ప్రవర్తన వెనుక కారణాన్ని అర్థం చేసుకుని, ఏది తప్పో.. ఎందుకు తప్పో వారికి అర్థమయ్యేలా చెప్పడం ముఖ్యం. చిన్నతనంలోనే నిజాయతీ, క్రమశిక్షణ, సమయపాలన, ఇతరుల పట్ల గౌరవం వంటి వారికి ఉపయోగపడతాయి.

# మీ పిల్లల స్కూల్ బ్యాగ్ బరువు ఎక్కువగా ఉంటే ఈ సూచనలు కనిపిస్తాయి



స్కూల్‌కు వెళ్లే పిల్లల బ్యాగ్‌లో పుస్తకాలు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, వాటర్ బాటిళ్లు, లంచ్ బాక్సులు, స్పోర్ట్స్ సామగ్రి వంటి అనేక వస్తువులు చేరుతుంటాయి. ఒక్కో వస్తువు తేలికగానే అనిపించినా, అన్నీ కలిపి బ్యాగ్ బరువు పెరిగితే పిల్లల మెడ, భుజాలు, వెన్నుపై అనవసరమైన ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. పిల్లలు నొప్పి గురించి చెప్పే వరకు వేచి చూడకుండా, బ్యాగ్ బరువు ఎక్కువగా ఉందో లేదో తల్లిదండ్రులు ముందుగానే గమనించడం మంచిది. బ్యాగ్ బరువు ఎక్కువగా ఉన్నప్పుడు పిల్లలు దానిని మోయడానికి ముందుకు వంగడం లేదా నడవడంలో ఇబ్బంది పడటం కనిపిస్తుంది. బ్యాగ్ పట్టీలు భుజాలపై గట్టిగా నొక్కడం, చర్మంలోకి దిగినట్లు కనిపించడం కూడా బరువు ఎక్కువగా ఉందనే సంకేతం అవుతుంది. అయితే పిల్లలు అసౌకర్యం లేదా నొప్పి గురించి చెప్పకపోయినా బ్యాగ్‌ను తేలికగా ఉంచడం అవసరం. భారీ బ్యాగ్ వల్ల తీవ్రమైన వెన్ను గాయాలు సాధారణంగా కనిపించకపోయినా, పిల్లలు బ్యాగ్‌తో నడుస్తూ జారిపడి లేదా పడిపోయినప్పుడు గాయం తీవ్రత పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లల వీపుపై అదనపు బరువు ఉన్నప్పుడు పడిపోవడం మరింత ప్రమాదకరంగా మారుతుంది.

**15 శాతానికి మించకూడదు..**

పిల్లల బ్యాగ్ బరువు వారి శరీర బరువులో 10 నుంచి 15 శాతానికి మించకూడదనే సూచన తరచూ వినిపిస్తుంది. అయితే పిల్లలందరికీ ఒకే పరిమితిని వర్తింపజేయడానికి తగిన ఆధారాలు లేవని నిపుణులు చెబుతున్నారు. పిల్లల శరీర పరిమాణం, శారీరక బలం, అభివృద్ధి స్థాయి, రోజువారీ కార్యకలాపాలు ఒక్కొక్కరికి భిన్నంగా ఉంటాయి. అందువల్ల సాధ్యమైనంత వరకు బ్యాగ్‌ను తేలికగా ఉంచడం, పిల్లల వ్యక్తిగత అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యం. స్కూల్ నుంచి పుస్తకాలు, ఇతర సామగ్రి తీసుకురావాలనే జాబితా వచ్చినప్పుడు, పిల్లలు ప్రతిరోజూ నిజంగా ఏ వస్తువులు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందో తల్లిదండ్రులు ఒకసారి పరిశీలించాలి. అవసరం లేని వస్తువులను బ్యాగ్‌లో ఉంచకుండా చూడాలి. ట్రెండీగా కనిపించే లేదా అలంకరణ కోసం మాత్రమే ఉపయోగించే వస్తువుల కంటే, తరగతిలో పిల్లలకు నిజంగా అవసరమైన ప్రాథమిక సామగ్రికే ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రస్తుతం పాఠశాలల్లో టెక్నాలజీ వినియోగం పెరగడంతో ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు కూడా పిల్లల బ్యాగ్‌లలో భాగమవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పుస్తకాలతోపాటు ల్యాప్‌టాప్, దాని ఛార్జర్‌ను కూడా ప్రతిరోజూ మోయాల్సి వస్తోంది. ఇంట్లో ఉపయోగించాల్సిన అవసరం లేని రోజుల్లో ల్యాప్‌టాప్‌ను పిల్లలు ఇంటికి తీసుకురాకుండా చూడటం ద్వారా బ్యాగ్ బరువును తగ్గించవచ్చు.

**తరచూ పరిశీలించాలి..**

పిల్లలు పెద్దయ్యే కొద్దీ స్కూల్ బ్యాగ్‌లో అవసరం లేని వ్యక్తిగత వస్తువులు కూడా చేరే అవకాశం ఉంటుంది. మేకప్ సామగ్రి, నెయిల్ పాలిష్, హెయిర్ డ్రైయర్ వంటి వస్తువులను పిల్లలు బ్యాగ్‌లో ఉంచడం వల్ల అదనపు బరువు చేరుతుంది. అందుకే బ్యాగ్‌లోని వస్తువులను తరచూ పరిశీలించి, అవసరం లేనివాటిని తొలగించడం మంచిది. పిల్లలకు సరైన బ్యాగ్‌ను ఎంచుకోవడం కూడా చాలా ముఖ్యం. పిల్లల శరీరానికి సరిగ్గా సరిపోయే బ్యాగ్‌ను ఎంచుకోవాలి. రెండు వెడల్పాటి, ప్యాడింగ్ ఉన్న భుజాల పట్టీలు, ప్యాడింగ్ ఉన్న వెనుక భాగం, బరువును సమానంగా పంచేలా ఉండే విభాగాలు ఉన్న బ్యాగ్‌లు ఉపయోగకరంగా ఉంటాయి. వీలైతే నడుము లేదా ఛాతీ పట్టీ ఉన్న బ్యాగ్‌ను ఎంచుకోవడం ద్వారా బరువును మరింత సమానంగా పంచవచ్చు. భారీ బ్యాగ్‌ను ఎత్తేటప్పుడు పిల్లలు నడుము నుంచి ముందుకు వంగకుండా మోకాళ్లను వంచి ఎత్తుకునేలా నేర్పించాలి. ఇలా చేయడం వల్ల బరువును ఎత్తే సమయంలో శరీరంపై పడే ఒత్తిడిని తగ్గించవచ్చు. చక్రాలు ఉన్న బ్యాగ్‌లు కొన్ని సందర్భాల్లో, ముఖ్యంగా గాయం నుంచి కోలుకుంటున్న పిల్లలకు ఉపయోగకరంగా ఉంటాయి. అయితే స్కూల్లో మెట్లు ఎక్కువగా ఉంటే లేదా జనసంచారం ఎక్కువగా ఉన్న మార్గాల్లో వాటిని లాగడం వల్ల ఇతరులు తడబడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి స్కూల్ వాతావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని బ్యాగ్‌ను ఎంచుకోవాలి.

**తరచూ శుభ్రం చేయాలి..**

కారు లేదా ఇతర వాహనం ప్రయాణిస్తున్నప్పుడు పిల్లలు బ్యాగ్‌ను వీపుపై వేసుకుని కూర్చోకూడదు. ప్రమాదం లేదా వాహనం అకస్మాత్తుగా ఆగిన సమయంలో బ్యాగ్ ఉండటం సీట్‌బెల్ట్ సరిగ్గా పనిచేయడాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల ప్రయాణ సమయంలో బ్యాగ్‌ను పిల్లల పక్కన ఉంచడం సురక్షితం. బ్యాగ్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం కూడా బరువును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. పాత నోట్లు, అవసరం లేని పేపర్లు, పూర్తయిన అసైన్‌మెంట్లు, ఖాళీ వాటర్ బాటిళ్లు, ఆహారపు ముక్కలు వంటి వాటిని తొలగించాలి. వారానికి ఒకసారి బ్యాగ్‌ను పూర్తిగా పరిశీలిస్తే అవసరం లేని వస్తువులు పేరుకుపోకుండా చూడవచ్చు. పిల్లల స్కూల్ బ్యాగ్‌లో ప్రతి వస్తువు అవసరమేనా అని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించడం ద్వారా అదనపు బరువును తగ్గించవచ్చు. ముఖ్యంగా పిల్లలు ముందుకు వంగి నడవడం, నడవడంలో ఇబ్బంది పడటం, పట్టీలు భుజాలపై గట్టిగా నొక్కడం వంటి లక్షణాలు పరిశీలించడం మంచిది.

# డ్యాన్సర్ల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేస్తాం

## ఘనంగా కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారం

తెలుగు ఫిలిం అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా జరిగింది. 2025--2027 సంవత్సరానికి సంబంధించి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు ఈ వేడుకలో అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించి ప్రమాణం చేశారు. అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలతా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖులు, యూనియన్ నాయకులు, డ్యాన్సర్లు, డ్యాన్స్ డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ అధ్యక్షురాలు సుమలతా దేవితో పాటు పలువురు సినీ ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత, ప్రముఖ నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ మరియు నటుడు తాగుబోతు రమేష్ విచ్చేసి నూతన బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ మాట్లాడుతూ, దళారుల ప్రమేయం లేకుండా కళాకారులకు నేరుగా చెల్లింపులు చేస్తున్నామని, తమ నిర్మాణ సంస్థ నుంచి తెలుగు డ్యాన్సర్లకు మరింత మెరుగైన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నటుడు తాగుబోతు రమేష్ మాట్లాడుతూ, డ్యాన్సర్ల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమష్టిగా శ్రమించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి. బాలకృష్ణ మాట్లాడుతూ, మెగా స్టార్ చిరంజీవి గారికి తాము వ్యతిరేమంటూ గతంలో కొన్ని ప్రచారాలు జరిగాయని, అవన్నీ పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు.



తమ యూనియన్ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ అందించే విషయంలో ఆర్థికంగా సహాయం చేసిన చిరంజీవి గారికి, రామ్ చరణ్ గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారిద్దరికీ తమ యూనియన్ ఎప్పటికీ రుణపడి ఉంటుందని, ప్రతి డ్యాన్సర్‌కు ఆరోగ్య బీమా కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. అసోసియేషన్ బైలా నిబంధనల ప్రకారమే పారదర్శకంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షురాలు సుమలతా దేవి తెలిపారు.

ప్రముఖ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా మాట్లాడుతూ, గడిచిన విషయాలను విడనాడి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఃఖీణణూ అభివృద్ధికి పునాది వేసిన వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కురాజు మాస్టర్, ప్రధాన కార్యదర్శి సోమరాజు, కోశాధికారి ఎల్. వెంకటేశ్వరరావుల సేవలను సభ ప్రత్యేకంగా స్మరించుకుంది. సుమలతా దేవి అధ్యక్షురాలిగా, జి. బాలకృష్ణ ప్రధాన కార్యదర్శిగా, ఇశ్రాయేలు పిట్ట (వడివేల్) కోశాధికారిగా, జి. శంకర్ ఉపాధ్యక్షుడిగా, పి. నాగమల్లేశ్వరరావు జాయింట్ సెక్రటరీగా, జి. రవితేజ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరియు పి. కన్నయ్య, జి. వెంకన్న, ఎం. రమేష్, ఎం. రాములు, కె. నిరంజని, సిహెచ్. సాయిలక్ష్మి తదితరులు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారంతో అసోసియేషన్‌లో కొత్త ఉత్సాహం సంతరించుకుందని, భవిష్యత్తులో డ్యాన్స్ కళాకారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం మరింత పట్టుదలతో పనిచేస్తామని నూతన నాయకత్వం సంకల్పం ప్రకటించింది.

# జాన్వీ కపూర్ పర్సనాలిటీ రైట్స్ కేసు అసభ్యకర

## కంటెంట్ తొలగించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశం

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల (పర్సనాలిటీ రైట్స్) పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచరం చేస్తున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాటాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక



ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా (వీమ్ఖ) తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరఫు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# త్రిష క్రిప్టిక్ పోస్ట్ వైరల్ఈ వయసులో డ్రామాలు

## చేయడం సిగ్గుచేటు అంటూ షాకింగ్ కామెంట్స్




తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా తమిళ స్టార్ హీరో విజయ్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత త్రిష పేరు తరచూ ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ క్రిప్టిక్ పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరినీ నేరుగా ప్రస్తావించకుండా, పరోక్షంగా ఎవరికో కౌంటర్ ఇచ్చేలా త్రిష చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ కొటేషన్‌ను షేర్ చేశారు. "ఈ వయసులో అనవసరమైన డ్రామాలు చేయడం సిగ్గుచేటు.. వెళ్లి కొంత డబ్బు సంపాదించండి.. ప్రశాంతంగా జీవించండి" అనే అర్థం వచ్చేలా ఆమె పోస్ట్ చేశారు. దీంతో అసలు త్రిష ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ మొదలైంది. అంతేకాకుండా "ఒకప్పుడు మనం ప్రార్థించిన జీవితం ఇప్పుడు మనకు లభించడం ఎంతటి అదృష్టం" అనే మరో కొటేషన్‌ను కూడా ఆమె పంచుకున్నారు. ఈ రెండు పోస్టులను కలిపి చూస్తున్న నెటిజన్లు.. త్రిష ప్రస్తుతం తనపై వస్తున్న విమర్శలు, వివాదాలకు పరోక్షంగా సమాధానం ఇచ్చారా అంటూ కామెంట్లు చేస్తున్నారు. తన పోస్టులో ఎవరినీ నేరుగా ప్రస్తావించలేదు. కాబట్టి ఆమె వ్యాఖ్యలు ఏ వివాదానికి సంబంధించినవో, ఎవరికి కౌంటర్‌గా పెట్టారో అధికారికంగా స్పష్టత లేదు. ఇక తమిళ స్టార్ హీరో విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి త్రిష పేరు ఆయనతో ముడిపెట్టి సోషల్ మీడియా లో అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఇటీవల విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని వార్తలు కూడా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో త్రిష తాజా పోస్ట్ ఎవరిని ఉద్దేశించి చేసిందనే దానిపై సోషల్ మీడియాలో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మాత్రం ఇదే ప్రధాన చర్చగా మారింది. ఇటీవలి రాజకీయ వివాదాలకు త్రిష స్పందించారా తనపై వస్తున్న నెగెటివ్ కామెంట్లకు సమాధాన మిచ్చారా లేక పూర్తిగా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశంపై ఈ పోస్టు చేశారా అనేది తెలియాల్సి ఉంది.

ఏదేమైనా.. ఎలాంటి పేరు చెప్పకుండా త్రిష పెట్టిన ఈ రెండు క్రిప్టిక్ పోస్టులు మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో "త్రిష ఎవరిని టార్గెట్ చేశారు" అనే ప్రశ్నకు సమాధానం కోసం అభిమానులు, నెటిజన్లు ఆసక్తిగా ఎదు రుచూస్తున్నారు.

# వెండితెరపైకి అసలైన నేర సామ్రాజ్యం

## అంచనాలు పెంచేస్తున్న మిర్జాపూర్ ది మూవీ ట్రైలర్

భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 04న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు. "సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ




రాదు... కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువులతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


# నేనంటే అతనికి పిచ్చి హాలీవుడ్ నటుడు టామ్

## క్రూజ్‌పై మల్లికా షెరావత్ హాట్ కామెంట్స్

బాలీవుడ్ హాట్ బ్యూటీ మల్లికా షెరావత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం కానున్న పాపులర్ రియాలిటీ షో 'ది ట్రైటర్స్ సీజన్ 2' త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆగస్టు 13 నుంచి ఈ షో స్ట్రీమింగ్ కానున్న నేపథ్యంలో, షోకి సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ ప్రోమోలు, విశేషాలు బయటికి వస్తున్నాయి. ఈ షోలో పాల్గొన్న మల్లికా షెరావత్.. హాలీవుడ్ స్టార్ హీరో టామ్ క్రూజ్‌తో తనకున్న పరిచయం గురించి సంచలన విషయాలు వెల్లడించారు.ు

షోలో భాగంగా తోటి కంటెస్టెంట్ మల్లికా షెరావత్‌ను ఉద్దేశించి, 'మీకు ఎప్పుడైనా ఎవరి మీదైనా క్రష్ ఉందా లేక అందరికీ మీపైనే క్రష్ ఉందా?' అని ప్రశ్నించారు. దీనికి మల్లికా బదులిస్తూ, 'అందరికీ నాపైనే క్రష్ ఉంది. ఇటీవల కాలంలో హాలీవుడ్ స్టార్





టామ్ క్రూజ్ కూడా నాపై మనసు పారేసుకున్నారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా దగ్గర ఫోన్ ఉంటే ఆయన పంపిన వీడియోలను కూడా చూపించేదాన్ని' అంటూ ఆశ్చర్యకరమైన వ్యాఖ్యలు చేశారు. అయితే, ఆయన ఎలాంటి వీడియోలు పంపుతారని తోటి కంటెస్టెంట్లు ప్రశ్నించగా.. తామిద్దరం కలిసి పార్టీలలో పాల్గొన్న క్షణాలకు సంబంధించిన వీడియోలని తెలిపింది. ఇక టామ్ క్రూజ్ వ్యక్తిత్వం చాలా అద్భుతంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కాగా, మల్లికా షెరావత్ చేసిన ఈ వ్యాఖ్యలపై టామ్ క్రూజ్ గానీ, ఆయన ప్రతినిధులు గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు ఇవి పూర్తిగా మల్లికా షెరావత్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలుగానే మిగిలిపోయాయి.

**ట్రైటర్స్ సీజన్ 2 విశేషాలు**

వ్యూహాలు, మోసాలు, ఎత్తుగడల ఆధారంగా సాగే ప్రసిద్ధ రియాలిటీ షో 'ది ట్రైటర్స్'. ఇందులో కంటెస్టెంట్లను రహస్యంగా నమ్మకస్తులు, ద్రోహులు అని రెండు రకాలుగా విభజిస్తారు. నమ్మకస్తులు ద్రోహులను గుర్తించి ఏరివేయాలని ప్రయత్నిస్తే, ద్రోహులు తమ గుర్తింపును బయటపెట్టకుండా ఇతరులను ఎలిమినేట్ చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో మల్లికా షెరావత్‌తో పాటు మునవర్ ఫరూఖీ, శ్వేతా తివారీ, రణవీర్ బ్రార్, రియా చక్రవర్తి, క్రిస్టల్ డిసౌజా, దలీప్ తాహిల్, పరుల్ గులాటి, షఫ్నీల్ గిల్, హర్మన్ సింఘా, ఇక్కా, సాహిల్ సలాథియా, అభిషేక్ మల్హాన్ తదితరులు పోటీలో పాల్గొంటున్నారు.

# సిద్ధార్థ్ వెబ్ సిరీస్‌కు కొత్త చిక్కులు ఆపరేషన్

## సఫేద్ సాగర్ బ్యాన్ చేయాలంటూ డిమాండ్

ప్రముఖ నటుడు సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా ఏరియల్ యాక్షన్ వెబ్ సిరీస్ 'ఆపరేషన్ సఫేద్ సాగర్' వివాదంలో చిక్కుకుంది. 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైన్యంతో కలిసి పోరాడిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారుల వీరోచిత గాథ ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. ఓని సేన్ దర్శకత్వంలో రూపొందిన ఈ ఆరు ఎపిసోడ్ల సిరీస్ ప్రస్తుతం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండగా, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. అయితే తాజాగా ఈ సిరీస్‌లోని ఒక సన్నివేశంపై ఆర్మీ వెటర్నరీ అధికారి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది.

సిరీస్‌లో భాగంగా వీరమరణం పొందిన స్క్వాడ్రన్ లీడర్ అజయ్ అహుజా (సిద్ధార్థ్ నటించిన పాత్ర) భౌతిక కాయంపై జాతీయ జెండాను కప్పిన విధానంపై భారత ఆర్మీ వెటర్నన్, శౌర్య చక్ర అవార్డు గ్రహీత కల్నల్ వెంబు శంకర్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర అభ్యంతరం తెలిపారు. 'ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా' నిబంధనల ప్రకారం శవపేటికపై త్రివర్ణ పతాకాన్ని తప్పుగా కప్పారని ఆయన పేర్కొన్నారు. శవపేటికపై జెండాలోని ఆకుపచ్చ భాగం కనిపించేలా తప్పుగా ప్రదర్శించారని, నిబంధనల ప్రకారం కాషాయ రంగు



తల వైపు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పొరపాటును సర్వీస్ హెడ్‌క్వార్టర్స్, మిల్యూటరీ అడ్వైజర్స్ ఎలా విస్మరించారంటూ ఆయన విస్మయం వ్యక్తం చేశారు. మేకర్స్ వెంటనే ఈ తప్పును డిజిటల్‌గా సరిదిద్దాలని, అప్పటివరకు నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ ప్రసారాన్ని నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ పొరపాటుపై మేకర్స్ మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కల్నల్ వెంబు శంకర్ కోరారు. ఈ సిరీస్‌లో సిద్ధార్థ్‌తో పాటు జిమ్ షెర్గిల్, అభయ్ వర్మ, మిహిర్ అహూజా, తారూక్ రైనా తదితరులు కీలక పాత్రల్లో నటించగా.. అభిజీత్ సింగ్ పర్మార్, కుశాల్ శ్రీవాస్తవ దీన్ని తెరకెక్కించారు. జాతీయ జెండా నిబంధనల వివాదం తెరపైకి రావడంతో మేకర్స్ దీనిపై ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సరికొత్త థ్రిల్లర్ మిస్సింగ్ మేఘన సురేష్ బాబు చేతుల

## మీదుగా విడుదలైన పిల్ల పిల్ల ఫస్ట్ లిరికల్ సాంగ్

టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాత్మక చిత్రాలతో పాటు సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు వస్తోన్న తాజా థ్రిల్లర్ చిత్రం "మిస్సింగ్ మేఘన". ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి కో సంయుక్త బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహిస్తున్నారు. రామ్ కార్తీక్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మరింత జోరందుకున్నాయి. సినిమాలోని ఫస్ట్ సింగిల్ అయిన "పిల్ల పిల్ల పిల్ల" లిరికల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను టాలీవుడ్ ప్రముఖ లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు అత్యంత ఘనంగా ప్రారంభించారు. రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన ఈ వేడుకకు నైపుణ్యం కలిగిన సినీ ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు మరియు నిర్మాత బెక్కం వేణుగోపాల్ హాజరయ్యారు. సురేష్ బాబు తన గోల్డెన్ హ్యాండ్‌తో పాటను విడుదల చేసి చిత్ర బృందానికి ఘన విజయం సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, సురేష్ ప్రొడక్షన్స్ కి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న ప్రత్యేక స్థానం గురించి కొనియాడారు. తమ సినిమా ఫస్ట్ సాంగ్ సురేష్ బాబు గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉందని, నన్ను నమ్మి అవకాశం కల్పించిన నిర్మాత నరేష్ బాబుకు, కో-ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో అద్భుతమైన పాటలు అందించిన సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్‌కు మరియు ఈ పాటకు ప్రాణం పోసిన ప్రముఖ గాయకుడు జావేద్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాత నరేష్ బాబు మాట్లాడుతూ, తమ సినిమా ప్రారంభోత్సవం కూడా సంతోషాన్నిస్తోందన్నారు

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111